నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర



www.suryaa.com

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం

మంగళవారం 23-7-2024 పేజీలు 7


## నేటి నుంచి ఎల్‌హెచ్‌బీ కోచ్‌లతో గరీబ్‌రథ్

కొత్త బోగీలతో సౌకర్యవంతమైన ప్రయాణం




**విశాఖపట్నం, జూలై 22, మేజర్‌న్యూస్:** అధునాతనమైన లింకే హాఫ్‌మన్ బుష్ (ఎల్‌హెచ్‌బీ ) బోగీలతో గరీబ్‌రథ్ ఎక్స్‌ప్రెస్ పరుగులు తీయనుంది. ఈ మేరకు సోమవారం రాత్రి నుంచే ఈ బోగీలతో సికింద్రాబాద్‌లో రైలు బయల్దేరి మంగళవారం ఉదయం విశాఖకు చేరనుంది. ప్రయాణీకులకు సౌకర్యం మిగతా 2లో

## అదృశ్యం కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి

-విజయనగరం జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్ -సైబరు నేరాలను ఛేదించేందుకు దర్యాప్తు అధికారులకు శిక్షణ ఇస్తాం -గంజాయి నియంత్రణకు ఆకస్మిక వాహన తనిఖీలు చేపట్టాలి



**విజయనగరం క్రైమ్, జూలై 22, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్, ఐపిఎస్ గారు జూలై 22న గజపతినగరం, పెద మానాపురం, బూర్జువలస పోలీసు స్టేషనులను ఆకస్మికంగా సందర్శించి, రికార్డులు తనిఖీ చేసారు. జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్, ఐపిఎస్ గారు గజపతినగరం, పెద మానాపురం, బూర్జువలస పోలీసు స్టేషనుల ప్రాంగణాలను, పరిసరాలను పరిశీలించారు. స్టేషను ప్రాంగణంలో గల వాహనాలు ఏ కేసుల్లో సీజ్ చేసినవి, ఎందుకు స్టేషను ప్రాంగణంలో ఉన్నవి అన్న విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీజ్ చేసిన వాహనాలకు ఆయా కేసుల వివరాలను ట్యాగ్ చేయాలన్నారు. పోలీసు స్టేషను సిబ్బందితో మమేకమై, వారు నిర్వహించే విధులను అడిగి తెలుసుకున్నారు. స్టేషను రిసెప్షన్ రికార్డులు పరిశీలించి, స్టేషనుకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని ఆదేశించారు. అనంతరం, స్టేషను రికార్డులు, సిడి ఫైల్స్ తనిఖీ చేసి, గ్రేవ్ కేసుల్లో దర్యాప్తును పరిశీలించారు. పోలీసు స్టేషను పరిధిలో జాతీయ రహదారి మిగతా 2లో

## జిల్లాలోని నష్ట వివరాలు అందజేయాలి

అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, జూలై 22, మేజర్‌న్యూస్:** జిల్లాలో గత నాలుగు రోజులుగా కురిసిన వర్షాల వలన జరిగిన నష్టం వివరాలను తక్షణమే అందజేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముందు జిల్లా అధికారులతో సమన్వయ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, ఆర్.డీ.ఓ డి.హుస్సేన్ సాహెబ్ భాగస్వాముల య్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా కురిసిన వర్షాల నేపథ్యంలో జరిగిన నష్టం నివేదికలను కలెక్టర్ కార్యాలయానికి సోమవారం సాయంత్రం లోగా సమర్పించా లని సంబంధిత శాఖలైన వ్యవసాయ, ఉద్యానవన శాఖలు, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, నీటిపారుదల, జీవీఎంసి,విద్యుత్, ఫైర్ తదితర శాఖలను కలెక్టర్ ఆదేశించారు. నివేదికలను మిగతా 2లో

## 7న 'గ్రేటర్' స్థాయీ సంఘ ఎన్నికలు

నోటిఫికేషన్ జారీ చేసిన జీవీఎంసీ ఇన్‌చార్జ్ కమిషనర్ హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, జూలై 22, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ(జీవీఎంసీ) స్థాయీ సంఘం ఎన్నికలను వచ్చే నెల 7వ తేదీన నిర్వహిస్తున్నట్టు జీవీఎంసీ ఇన్‌చార్జ్ కమిషనర్, విశాఖపట్నం జిల్లా కలెక్టరు ఎం.ఎన్. హరేంధిర మిగతా 2లో

## జీవీఎంసీ కమిషనర్‌గా సంపత్ కుమార్

నేడు బాధ్యతల స్వీకరణ



**విశాఖపట్నం, జూలై 22, మేజర్‌న్యూస్:** మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) కమిషనర్‌గా పి.సంపత్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించను న్నారు. ఈ మేరకు అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. జీవీఎంసీ మిగతా 2లో

## 6వ విడతలో 176 మొబైల్ ఫోన్లు రికవరీ



-రూ.25 లక్షల విలువగల ఫోన్లు బాధితులకు అందజేత

- జిల్లా ఎస్పీ దీపిక పాటిల్

2లో

## ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రాధాన్యత

-క్షేత్రస్థాయిలోనే వినతుల పరిష్కారానికి చర్యలు జరగాలి :జిల్లా కలెక్టర్ ఏ శ్యాం పసాద్



**సాలూరు, జూలై 22, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలు పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని, మండల స్థాయిలోనే ఆయా ప్రాంత సమస్యలు పరిష్కారం కావాలని అందుకు అధికారులు అనువైన చర్యలు తీసుకోవాలని తద్వారా అర్జీదారులకు ఆర్థిక ఇబ్బందులు సమయ పాలన తగ్గుతాయని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం సాలూరు ఎం. పి. డి. ఒ. కార్యాలయం లో సంయుక్త కలెక్టర్ ఎస్ ఎస్ సోబిక, ఆర్ డి ఒ కె హేమలత లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజలు పలు సామాజిక, వ్యక్తిగత సమస్యలకు పరిష్కారం కోరుకుంటూ అర్జీలు అందజేశారు. అర్జీ ల పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ అదేశాలు, సూచనలు మిగతా 2లో

## ఆగస్టు 15న అన్నక్యాంటీన్లు ప్రారంభం

-అనుమతి లేని వాటర్‌ప్లాంట్లను సీజ్ చేయాలి -మున్సిపాల్టీల్లో వ్యాధుల వ్యాప్తిని అరికట్టాలి -జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**విజయనగరం బ్యూరో, జులై 22, మేజర్‌న్యూస్:** రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు 15న ప్రారంభించేందుకు జిల్లాలోని 3 అన్న క్యాంటీన్లను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. విజయనగరం, బొబ్బిలి, రాజాం, నెల్లిమర్ల మున్సిపల్ కమిషనర్లతో తన ఛాంబర్‌లో సోమవారం సమావేశం నిర్వహించారు. ముందుగా మున్సిపాల్టీల్లో త్రాగునీటి సరఫరా, పారిశుధ్యంపై, వ్యాధుల వ్యాప్తిపై సమీక్షించారు. మున్సిపాల్టీల్లో పారిశుధ్యాన్ని మెరుగు పర్చాలని, దోమల వ్యాప్తిని అరికట్టాలని, సురక్షితమైన త్రాగునీటిని సరఫరా చేయాలని కమిషనర్లను ఆదేశించారు. వారం రోజుల్లో కాలువల్లో పూడికలను తొలగించి, ఫాగింగ్, స్ప్రేయింగ్ చేయించాలన్నారు. మలేరియా, విషజ్వరాలు, టైఫాయిడ్, డయేరియా తదితర వ్యాధుల వ్యాప్తిని పూర్తిగా అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణాల్లో సరఫరా చేస్తున్న త్రాగునీరు కలుషితం అవ్వకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మున్సిపల్ ప్రాంతాల్లో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న అన్ని ఆర్ఓ ప్లాంట్లపై దాడులు చేసి, మంగళవారం సాయంత్రానికి మూసివేయించాలని ఆదేశించారు. ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా చాలావరకు వ్యాధులను నివారించవచ్చన్నారు. దీనికోసం సోషల్ మీడియా, ఛానళ్లు, పేపర్లలో ప్రకటనలు ఇవ్వాలని సూచించారు. అన్న క్యాంటీన్లపై కలెక్టర్ సమీక్షించారు. ఆగస్టు 15న మిగతా 2లో

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలి

-జవాబుదారీతనంతో స్పందించాలి

-జిల్లా అధికారులకు దిశా నిర్దేశం

-జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

**అనకాపల్లి ప్రతినిధి, జూలై 22, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చే అర్జీదారుల సమస్యలపై జవాబుదారీతనంతో స్పందించి, అర్జీలు పునరావృతం కాకుండా పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రతి ఫిర్యాదుపై అధికారులు తీసుకున్న చర్యలతో అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం ఉండాలని సూచించారు. పీజీఆర్ఎస్ అత్యంత ప్రతిష్టాత్మక కార్యక్రమమని,



## హైటెక్ జూదగృహంపై దాడి

-జూలు విదిల్చిన జిల్లా ఎస్పీ దీపిక -పోలీసులలో కలకలం



**అనకాపల్లి, జూలై 22, మేజర్‌న్యూస్:** అనకాపల్లిలో ఒక జూదగృహంపై పోలీసులు దాడి చేయడం సంచలనం రేకెత్తించింది. జూదగృహంపై దాడి చేసి 27,500 నగదు, 7 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకుని, పదిమంది జూదరులను అదుపులోకి తీసుకుని కేసునమోదు చేసారు. జూదగృహంపై దాడి చేయడం అన్నది సహజమైన విషయమే కదా అనుకుంటే పప్పులో కాలేసినట్టే. దొరికిన నగదు 27 వేల రూపాయలే కదా అనుకుంటున్నారేమో నగదు తో పాటు టోకెన్లు కూడా ఉన్నాయి. ఒకొక్క టోకెన్ 25వేల రూపాయలు కావడం విశేషం. ఎన్ని టోకెన్లు దొరికారన్న విషయమై సమాచారం దొరకలేదు. హైటెక్ స్థాయిలో చాలాకాలంగా ఈ జూదం నడుస్తుంది. ఇటువైపు ఏ పోలీస్ అధికారి ఎందుకో మరి కన్నెత్తి చూడడు. దీని నిర్వాహకులు ప్రతి నెల స్టేషన్ కు మామూళ్లు పంపిస్తున్నారనే విమర్శలు స్థానికుల నుంచి అయితే వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ బదిలీలు జరిగాయి. జిల్లా ఎస్పీ మహిళ అని డిపార్ట్మెంట్ అధికారులు తేలిగ్గా తీసుకున్నారు. ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన ఎం. దీపిక అనూహ్యంగా అసాంఘిక కార్యకలాపాలపై తనదైన శైలిలో తడాఖా చూపడం పోలీసుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. చాలా కాలంగా అనకాపల్లిలో పలు చోట్ల జూదగృహాలు నడుస్తున్నాయి. జిల్లా ఎస్పీ కొత్త గా బాధ్యతలు స్వీకరించారు కనుక చర్యలు చేపడతారనే ఆశతో ఆమె దృష్టికి కొందరు ఈ జూదం గురించి తెలిపారు. తక్షణమే ఆమె స్పందించి జూద గృహం పట్టణ పోలీస్ స్టేషన్ మిగతా 2లో

## సూర్యతేజనగర్‌లో అక్రమ అంతస్తుల కూల్చివేత

-గ్రౌండ్ ఫ్లోర్‌లో దుకాణాలకే వేసిన తాళాలు లేకపోవడంతో.. అడ్డంగా గోడలు నిర్మాణం

-'సూర్య' కథనానికి స్పందించిన అధికారులు

**ఆరిలోవ, జూలై 22, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 12వ వార్డు సూర్య తేజనగర్‌లో రే పథకం ఇళ్లపై అదనపు అంతస్తులు నిర్మాణం చేస్తున్నారని, రోడ్డు సైడ్ గృహల ను వాణిజ్య షాపులుగా మారుస్తున్నారని కథనాన్ని మూడు రోజుల క్రితం సూర్య దినపత్రికలో ప్రచురించడంతో జోన్-2 ఏసిపి శాస్త్రి ఆదేశాల మేరకు అధికారులు స్పందించి సోమవారం మిగతా 2లో



## వరద నీటిపై అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, జూలై 22, మేజర్‌న్యూస్:** ఒడిశాలో భారీగా కురుస్తున్న వర్షాలతో ఎగువ నుండి నాగావళి, వంశధార నదులకు వచ్చి చేరుతున్న వరద నీటిపై ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ తో కలసి సోమవారం సాయంత్రం ఆయన జిల్లాలోని పలు ముఖ్య శాఖల అధికారులతో తన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీగా కురుస్తున్న వర్షాలతో నదీ ప్రవాహం ప్రమాద స్థాయిని దాటినట్లయితే గొట్ట వద్ద గేట్లను ఎత్తడానికి తగిన ఏర్పాట్లతో అధికారులు సిద్దంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను, అధికారులను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రధాన నదుల మిగతా 2లో

## మండల మహిళా సమాఖ్యలో అక్రమాలు..!

-వివోఏ లా అవకతవకలు

-సంఘాల నుండి అధిక వసూళ్లు -రోడ్ ఎక్కిన వెలుగు అవినీతి బాగోతం



**పార్వతీపురం రూరల్, జూలై 22, మేజర్‌న్యూస్:** మహిళలు ఆర్థిక పురోగతి సాధించాలన్న సంకల్పంతో ఏర్పాటు చేసిన వెలుగులో రోజుకు అవినీతి అక్రమాలు బయటపడుతూనే ఉన్నాయి. క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధిగా విధులు నిర్వహించాల్సిన వివోఏలు ఎక్కడ చూసినా మిగతా 2లో

## వ్యాపారాల కోసమే కార్పొరేటర్లు జంప్!

-స్థాయి సంఘం ఎన్నికల్లో గెలుపు మాదే

-మీడియాతో జీవీఎంసీ డిప్యూటీ మేయర్లు

-ప్రజలు అధికారం కట్టబెట్టినా కూటమి పార్టీల దొంగదెబ్బ

-వైసీపీ కార్పొరేటర్లను లాక్కోవడం కూటమి పార్టీలకు తగదు



**విశాఖపట్నం, జూలై 22, మేజర్‌న్యూస్:** అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే కూటమి ప్రభుత్వం వైసీపీ కార్పొరేటర్లకు గాలం వేస్తోందని జీవీఎంసీ డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కటుమూరి సతీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో వైసీపీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి భర్త శ్రీనివాస్‌తో కలిసి సోమవారం మీడియాతో మాట్లాడారు. కార్పొరేటర్ల వ్యాపారాలకు ఇబ్బందులు మిగతా 2లో

## విద్యుత్ ప్రమాదాలను అరికడదాం

ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ ఎల్ మహేంద్రనాద్



**విశాఖపట్నం, జూలై 22, మేజర్‌న్యూస్:** విద్యుత్ భద్రతా ప్రమాణాలు పాటిస్తూనే ప్రమాదాల్ని నివారిద్దామని ఈపీడీసీఎల్ సూపరింటెండెట్ ఇంజినీర్ ఎల్. మహేంద్ర నాథ్ ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. భారీ వర్షాలు, గాలులు వచ్చినప్పుడు ప్రజలు విద్యుత్ ప్రమాదాలకు గురి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తుఫాన్ సమయంలో ఇళ్లలోని గృహోపకరణాల స్విచ్‌ల్ని ఆఫ్ చేయాలని, తడి చేతులతో స్విచ్‌ల్ని ఆఫ్, ఆన్ చేయొద్దన్నారు. పిల్లలు విద్యుత్ ఉపకరాణాలను తాకనీయొద్దని, సర్వీస్ వైరు తెగి పడినా, జాయింట్స్ కట్ అయినా ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని తాకకూడదన్నారు. వర్షాల సమయంలో విద్యుత్ స్తంభాలు, స్టే వైర్లను మిగతా 2లో




# నేటి నుంచి ఎల్‌హెచ్‌బీ కోచ్‌లతో గరీబ్‌రథ్

(మొదటి పేజీ తరువాయి)

అత్యంత భద్రతను పెంపొందించే లక్ష్యంతో భారతీయ రైల్వేలు ఈ అధునాతన బోగీలను అందుబాటులోకి తెచ్చాయి. ఈ బోగీలతో రైలు అత్యుత్తమ రైడింగ్ సౌకర్యం, మెరుగైన భద్రతా ఫీచర్‌లు , మెరుగైన వేగ సామర్థ్యం కారణంగా తగ్గిన ప్రయాణ సమయాలకు ప్రసిద్ధి చెందాయి. రైలు నం. 12740 సికింద్రాబాద్-విశాఖపట్నం గరీబ్‌రథ్ ఎక్స్‌ప్రెస్ కొత్త బోగీలతో సోమవారం నుండి తిరుగు దిశలో రైలు 12739 విశాఖపట్నం-సికింద్రాబాద్ గరీబ్‌రథ్ ఎక్స్‌ప్రెస్ మంగళవారం నుండి నూతన బోగీలతో ప్రయాణం సాగించనుందని వాల్తేరు రైల్వే సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె. సందీప్ తెలిపారు. ఈ కొత్త రేక్‌లో 18 3వ తరగతి ఎకానమీ కోచ్‌లు 18, రెండు జనరేటర్ మోటార్ కార్లతో సహా మొత్తం 20 ఎల్‌హెచ్‌బీ కోచ్‌లు ఉంటాయని వెల్లడించారు.

# జీవీఎంసీ కమిషనర్‌గా సంపత్ కుమార్

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఈ నెల 23న ఉదయం 11గంటలకు కమిషనర్ బాధ్యతలు స్వీకరిస్తారని ఆయన స్పష్టం చేశారు.

# జిల్లాలోని నష్ట వివరాలు అందజేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్లు, జిల్లా అధికారులు, జీవీఎంసీ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15న అన్నక్యాంటీన్లు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించాలని నిర్ణయించిందని, విజయనగరంలో రెండు, బొబ్బిలిలో ఒక క్యాంటీన్‌ను ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే రాజాం, నెల్లిమర్ల అన్న క్యాంటీన్లతోపాటు, విజయనగరం ఘోషా ఆసుపత్రిలో ఏర్పాటు చేయనున్న అన్న క్యాంటీన్‌ను సెప్టెంబరు 21 నాటికి సిద్ధం చేయాలన్నారు. అవకాశం ఉంటే రాజాం అన్న క్యాంటీన్‌ను కూడా ఆగస్టు 15నే ప్రారంభించాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ ఎస్‌డి అనిత, విజయనగరం మున్సిపల్ కమిషనర్ ఎం.మల్లయ్యనాయుడు, నెల్లిమర్ల కమిషనర్ బాలాజీ ప్రసాద్, బొబ్బిలి కమిషనర్ ఎల్.రామలక్ష్మి, రాజాం కమిషనర్ జె.రామప్పలనాయుడు, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఎస్.భాస్కరరావు, పబ్లిక్ హెల్త్ ఇఇ దక్షిణామూర్తి, సహాయ మలేరియా అధికారి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు
# జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలి

(మొదటి పేజీ తరువాయి)

దీనికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలను స్వయంగా ఆలకించి స్వీకరించారు. వెంటనే సంబంధిత శాఖాధికారులకు సిఫార్సు చేసి, అర్జీదారుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు డిప్యూటీ కలెక్టర్లు ఎస్ వి ఎస్ సుబ్బలక్ష్మి , రమామణి భాగస్వాములై అర్జీదారుల నుంచి పలు వినతులను స్వీకరించారు. అన్ని విభాగాల జిల్లాస్థాయి అధికారులు, ఇతర అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 175 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు (సి సి ఎల్ ఏ) చెందినవి 102 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 13, సర్వే సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ సంబంధించి 14, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి 9, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కు సంబంధించి 5 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 32 వినతులు వచ్చాయి.

# హైటెక్ జూదగృహంపై దాడి



(మొదటి పేజీ తరువాయి)

పరిధిలో ఉంది కనుక ఆమె తెలివిగా రూరల్ పోలీసులను దాడికి పంపారు. రూరల్ పోలీసులు అక్కడకు వెళ్లే సరికి టౌన్ పోలీసులు అక్కడ ఉండడం విశేషం. విషయం వీరికి ఎలా తెలిసింది ? చాలా కాన్ఫిడెన్షియల్ విషయం బయటకు ఎలా పొక్కింది ? రూరల్ పోలీసులలో కోవర్టులు ఉన్నారా ? విషయం తెలుసుకున్న ఎస్పీ ముందు షాక్ అయినప్పటికీ తేరుకుని జూదరుల వద్ద ఉన్న ఫోన్లు సీజ్ చేయమని ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. దీనిపై లోతైన దర్యాప్తు చేపట్టనున్నట్లు సమాచారం. ఈ దర్యాప్తు లో డిపార్ట్మెంట్ మనుషులు ఉన్నట్లు రుజువైతే వారిపై తీవ్ర చర్యలు ఉంటాయని తెలుస్తోంది . పూడిమడకరోడ్ లో సత్యనారాయణ అనే ఒక కాంట్రాక్టర్ ఇంటిలో జూద గృహం నిర్వహిస్తున్నారు. జూద నిర్వాహకులు రాజకీయ దళారులు. ఠంచన్ గా మామూళ్లు పంపిస్తున్నాం...తమ ప్రభుత్వం అధికారంలో ఉందనే ధీమా నిర్వాహకులలో ఉంది. అంతా ఓకే..కానీ నూతనంగా వచ్చిన జిల్లా ఎస్పీ ని తక్కువ అంచనా వేసారు. కాషాయ దుస్తులు ధరించిన మహిళ ఇలా రుద్ర కాళిలా విరుచుకుపడుతుందని అస్సలు ఊహించలేదు. ఇందులో కొసమెరుపు ఏమిటంటే టౌన్ సీఐ కి కూడా తెలియకుండా దిగువస్థాయి సిబ్బంది ఈ తంతు నడిపినట్లు విశ్వసనీయ సమాచారం.

# విద్యుత్ ప్రమాదాలను అరికడదాం

(మొదటి పేజీ తరువాయి)

ముట్టుకోవద్దని, ఇంటి పరిసరాల్లో చెట్లు, కరెంటు పోల్స్ పడినా, వాలిపోయినా, వైర్లు తెగినా వెంటనే విద్యుత్ కార్యాలయం, కంట్రోల్ రూంనకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇంటి ఆవరణలో నీళ్ల మోటారు, పంపులు, వాటికున్న కరెంట్ వైర్లు, జాయింట్స్‌ను తాకరాదని, గాలి వాన సమయంలో కరెంట్ లైన్‌ల కింద నిలబడటం కూర్చోవడం చేయొద్దన్నారు.

**వైర్లతో జాగ్రత్త**

విద్యుత్ ప్రసరించే తీగలు (కండక్టర్) తెగి పడితే వాటిలో విద్యుత్ ప్రసారం ఉన్నట్టుగా పరిగణించి, సరైన రక్షణ కల్పించేంత వరకు నేరుగా తాకకుండా విద్యుత్ శాఖ సిబ్బందికి లేదా టోల్ ఫ్రీ నంబర్ 1912కు సమాచారమివ్వాలన్నారు. మోటార్ల స్టార్టర్లు, మోటార్లు వర్షం వల్ల నీటిలో మునగడం, పూర్తిగా తడవడం వల్ల షార్ట్ సర్క్యూట్ జరిగే ప్రమాదం ఉందని, రైతులు కూడా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎవరైనా విద్యుత్ షాక్‌కు గురైనా, విద్యుత్ పరికరాన్ని గానీ నేరుగా తాకొద్దని, తక్షణమే సమీపంలోని విద్యుత్ అధికారి/సిబ్బందికి తెలియజేయాలని ఎస్‌ఈ కోరారు. ఇళ్లు, భవన నిర్మాణాల సమయంలో నిర్మాణదారులు రక్షణ చర్యలు చేపట్టాలని, అజాగ్రత్తగా ఉంటే ప్రమాదాలు తప్పవన్నారు. అంతర్గత వైరింగ్‌కు ఉపయోగించే విద్యుత్ వైర్లు, స్విచ్‌లో, ఉపకరణాల్లో నాణ్యత కలిగిన వాటినే ఉపయోగించాలన్నారు. ఇళ్లలోని స్విచ్ బోర్డుల్ని పిల్లలకు అందనంత ఎత్తులో అమర్చుకోవాలని, విద్యుత్ సర్వీస్‌కు, ఇంట్లో ఉపయోగించే పరికరాలకు తప్పనిసరిగా ఎర్తింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. డాబాలపై దుస్తులు ఆరవేసేటప్పుడు, నిర్మాణ ప్రాంతాల్లో ఇళ్లపైన/సమీపంలోనూ విద్యుత్ సరఫరా ఉంటే తగినంత దూరం పాటించాలని మహేంద్రనాథ్ సూచించారు.

# 6వ విడతలో 176 మొబైల్ ఫోన్లు రికవరీ

**అనకాపల్లి, జూలై 22, మేజర్‌న్యూస్:** మిస్సింగ్ మొబైల్స్‌ను గత ఐదు విడతలుగా రికవరీ చేశామని, 6 వ విడతలో భాగంగా 176 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశామని జిల్లా ఎస్పీ ఎం దీపక్ పాటిల్ అన్నారు. తన కార్యాలయంలో సోమవారం 6 వ విడత మొబైల్ రికవరీ మేళను నిర్వహించి విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు మంచి సేవలందించేందుకు ఐటీ కోర్ టీమ్, పోలీసులు మొబైల్ ట్రాకింగ్ పై బాగా పని చేస్తున్నారన్నారని, పోయిన మొబైల్ ఫోన్లను రికవరీ చేసేందుకు గట్టిగా ప్రయత్నిస్తున్నామన్నారు. ఇప్పటివరకు ఆరు విడతల్లోని 3500 ఫిర్యాదులు అందగా అందులో 1756 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి దాని విలువ రెండు కోట్ల 45 లక్షల రూపాయలు ఉంటుందని అన్నారు. మొబైల్ మిస్సింగ్ గురించి ప్రజలు పోలీసు స్టేషన్లకు వెళ్ళడం పై అసౌకర్యంగా ఉందని ఫీడ్ బ్యాక్ రావడంతో సులభతరమైన పద్ధతిలో మొబైల్ ట్రాకింగ్ సర్వీస్ వెబ్ సైట్ ను ఏర్పాటు చేశామన్నారు. మొబైల్ మిస్సింగ్ కేసులలో త్వరితగతిన రికవరీ అవుతున్నందువలన ప్రజలు మొబైల్ మిస్సింగ్ పై ఫిర్యాదులు చేయుటకు ముందుకు వస్తున్నారన్నారు. సెల్ ఫోన్లు పోగొట్టుకున్న, చోరీ అయిన వాటి పరిష్కారం పై అనకాపల్లి జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. సెల్ ఫోన్లు రికవరీ చేసి ఇవ్వడం ఆనందంగా ఉందని, జిల్లా ఎస్పీ కి, అనకాపల్లి జిల్లా పోలీసులకు సెల్ పోన్లు పొందిన వ్యక్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మొబైల్ రికవరీ మేళా కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, అప్పలనాయుడు, కుమారస్వామి, గణేష్, ఎస్సై రఘు వర్మ, ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# అదృశ్యం కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కువగా ఉన్నందున రోడ్డు ప్రమాదాలను జరగకుండా భద్రత చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను, కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదాల జరిగేందుకు ఆస్కారం గల ప్రాంతాలను, బ్లాక్ స్పాట్ లుగా గుర్తించిన ప్రాంతాలను జిల్లా ఎస్పీగారు జాతీయ రహదారిపై స్వయంగా సందర్శించి, పరిశీలించారు. ప్రమాదాల నియంత్రకు చర్యలు చేపట్టాలని, ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టాలని, విధిగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని ప్రజలకు రక్షణ చట్టాల పట్ల అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. సైబరు నేరాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, సైబరు మోసగాళ్ళు పంపే లింకులను క్లిక్ చేయవద్దన్నారు. సైబరు మోసానికి గురైతే 1930కు కాల్ చేయాలన్నారు. ఇలా చేయడం వలన వారి అకౌంట్స్ లో ఫ్రీజ్ అయిన నగదు, తిరిగి బాధితులకు వచ్చే అవకాశం ఉందన్నారు. సైబరు నేరాలను దర్యాప్తు చేసేందుకు దర్యాప్తు అధికారులకు త్వరలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. అదృశ్యం కేసుల్లో నిర్లక్ష్యం వద్దని, వారి ఆచూకీ త్వరితగతిన కనిపెట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. అమ్మాయిలు, మహిళలు మోసపోకుండా చైతన్యం కల్పించేందుకు వారి తల్లిదండ్రులు చొరవ చూపి, అవగాహన కల్పించాలన్నారు. గంజాయి అక్రమ రవాణా నియంత్రకు చర్యలు చేపట్టాలని, పట్టుబడిన నిందితులనే కాకుండా అక్రమ రవాణకి కారకులైన ప్రధాన వ్యక్తులను గుర్తించి, అరెస్టు చేయాలన్నారు. స్టేషను పరిధిలో గతంలో పట్టుబడిన గంజాయి కేసుల సిడి ఫైల్స్ పరిశీలించి, ఆయా కేసుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం, హిస్టరీ షీట్లును పరిశీలించి, చెడు నడత కలిగి, చురుకుగా ఉన్న వ్యక్తులపై నిఘా ఏర్పాటు చెయ్యాలని అధికారులను జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్, ఆదేశించారు. జిల్లా ఎస్పీ గారు ఆకస్మిక తనిఖీల నిర్వహించిన సమయంలో బొబ్బిలి డిఎస్పీ శ్రీ పి.శ్రీనివాసరావు, గజపతినగరం సిఐ శ్రీ ఎన్.వి.ప్రభాకర్, స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీ కే.కే.వి.విజయనాథ్, గజపతినగరం ఎస్సై శ్రీ యు.మహేష్, బూర్జువలస ఎస్సై లక్ష్మి ప్రసన్న కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది హాజరుగా ఉన్నారు.

# 7న 'గ్రేటర్' స్థాయీ సంఘ ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఎన్నికల నోటీఫికేషన్‌ను జారీచేశారు. ప్రస్తుత స్థాయీ సంఘం కాలపరిమితి ముగిసినందున, తదుపరి స్థాయీ సంఘ సభ్యులను ఎన్ను కొనుటకు ఎన్నికల నోటీసు జారీ చేశామని, ఈ స్థాయి సంఘం ఎన్నికలకు సంబంధించి నామినేషన్ పత్రములు కార్యాలయం పని వేళలలో జీవీఎంసీ కార్యదర్శి విభాగం నుంచి పొందవచ్చునని జీవీఎంసీ ఇన్‌చార్జ్ కమిషనర్ హరేంధిర ప్రసాద్ వివరించారు. స్థాయీ సంఘం సభ్యుల ఎన్నిక ప్రక్రియ నియమావాళికి సంబంధించి సోమవారం నుంచి ఈ నెల 30వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని అదనపు కమిషనర్ (జనరల్) కార్యాలయంలో నామినేషన్లు స్వీకరిస్తామని స్పష్టం చేశారు. ఈ నెల 30 సాయంత్రం 5.00 గంటలకు మొత్తం అందిన నామినేషన్లు జాబితాను ప్రచురించబడునని, 31న ఉదయం 11.00 గంటల నుండి నామినేషన్ల స్క్రూటినీ జరుగునని, అదే రోజున అర్హత గల ప్రామాణికమైన అర్హత కలిగియున్న నామినేషన్ల జాబితాను ప్రచురించబడునని తెలిపారు. ఆగస్టు 3న మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు ఉపసంహరణకు తుది గడువని. అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రచురించబడునన్నారు. ఆగస్టు 7 ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు జివిఎంసి ప్రధాన కార్యాలయం నందు గల సమావేశ మందిరము నందు ఎన్నికల ప్రక్రియ మరియు ఓట్ల లెక్కింపు జరిపి తుది ఫలితాలు ప్రకటిస్తామని తెలిపారు.

# ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

అందజేశారు. జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ అధికారులతో మాట్లాడుతూ అధికారులు ప్రతి మంగళవారం, శుక్రవారం క్షేత్ర స్థాయి సందర్శన చేయాలని తెలిపారు. భారీ వర్షాలు నేపథ్యంలో రోడ్లు మరమ్మత్తులు, కొత్త రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేసి పంపించాలని అధికారులను అదేశించారు. రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్, జలవనరులు, వ్యవసాయ శాఖ అధికారులు వర్షాలు వలన జరిగిన నష్టంపై నివేదిక అందించాలని తెలిపారు. వార్తపత్రికలలో వచ్చే వ్యతిరేక వార్త లకు అధిక ప్రాదాన్యత యిచ్చి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి శాఖ 100 రోజులు కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ప్రతి నెల రెండు బ్లడ్ క్యాంపులు నిర్వహించాలని తెలిపారు. సంయుక్త కలెక్టర్ ఎస్ ఎస్ సోబిక మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సుమారు 260 అర్జీలు అందాయని వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి అర్జీ పరిష్కారం పై పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఇకపోతే సోమవారం నాటి గ్రీవెన్స్కు వచ్చిన అర్జీలు ఇలా ఉన్నాయి. సాలూరు మండలం దాసర వీధి వినాయక రెసిడెన్సి అపార్ట్మెంట్లో 25 కుటుంబాలు గత 12 సంవత్సరాలుగా నివసిస్తున్నాయని, మున్సిపాలిటీకి చెల్లించవలసిన పన్ను కూడా సక్రమంగా చెల్లిస్తున్నామని, గత సంవత్సరంలో కురిసిన వర్షాలకు కారణంగా మా అపార్ట్మెంట్ చుట్టూ ఉన్నవారు వారి స్థలమును ఎత్తి చేసుకొనుట వలన తమ అపార్ట్మెంట్ లోతట్టు ప్రాంతానికి చేరిందని వర్షాలు పడితే నీట మునిగి నాన్న ఇబ్బందులు పడుతున్నామని చుట్టుపక్కల నకి పోవాల్సిన మురుగునీరు నిలబండడంతో ఇబ్బందులు గురవుతున్నామని వర్షం నీరు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సాలూరు మండలం కొత్తవలస గ్రామ పంచాయితీలో 7 గ్రామాలు ఉన్నాయని, సుమారుగా రెండు వేల జనాభా ఉన్నారని, సాలూరు దండిగాం ఆర్, బి రోడ్ నుంచి కొత్తవలస పంచాయితీ గల ఏడు గ్రామాలకు ఉన్న ప్రధాన రహదారి మరమ్మతులు చేపట్టాలని సర్పంచ్ ఎం లక్ష్మణరావు కోరారు. మక్కువ మండలం అంటి వలస గ్రామం నుండి శంబర గ్రామానికి వెళ్లే రోడ్డు సరిగ్గా లేదని, గ్రామం నుంచి స్మశాన వాటికకు రోడ్డు సదుపాయం లేదని, గ్రామం లో రెండు వీధులకు కాలువలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, గ్రామానికి సామాజిక భవనం లేదని ఒ. మోహన్ రావు వినతి పత్రం సమర్పించారు. పాచిపెంట మండలం గొట్టూరు పంచాయతీ పరిధిలో గల వేటగానివలస జంక్షన్ వద్ద సబ్ సెంటర్ ను 70% నిర్మించి ఉన్నారని, అర్ధాంతరంగా నిర్మాణం ఆపడం మూలంగా ఆరోగ్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సబ్జెక్టు పూర్తికి చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు. పాచిపంట మండలం గరిసిగుడ్డి పంచాయతీ పరిధిలోగల తాడివలస, మద్దివలస, సరసపాడు మూడు గ్రామాలకు పాఠశాల వసతి కల్పించాలని కోరారు. సాలూరు మండలం పెద్ద కుమ్మరి వీధి కి చెందిన కె.అప్పారావు మూడు చక్రాల వాహనం మంజూరు చేయాలని కోరారు. సాలూరు మండలం చంద్రపువలస గ్రామానికి చెందిన చుక్క.వసంత లక్ష్మి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాని, మెడికల్ పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు. సాలూరు మండలం సాలూరు గ్రామానికి చెందిన ఎస్. జోగారావు వృద్ధాప్య పెన్షన్ ఇప్పించాలని వినతి పత్రం సమర్పించారు.

సాలూరు మండలం పెదపదం పంచాయతీ పరిధిలో వెంగళరాయ సాగర్ జలాశయం నుండి ఎత్తిపోతల పథకం మంజూరు చేయించి ఆరికట్టు రైతులకు ఆదుకోవాలని ఆయా గ్రామాల రైతులు కోరారు. ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే 5000 ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు పది పంచాయతీ గ్రామ గిరిజనులకు తాగునీటి అవకాశం మెరుగుపడుతుందని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల మహిళా సమాఖ్యలో అక్రమాలు..!



(మొదటి పేజీ తరువాయి)

అక్రమాలకు పాల్పడుతున్నా రన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్నిచోట్ల బయటపడుతుంటే మరికొన్ని చోట్ల జరిగిన అవకతవకలను గోప్యంగా ఉంచుతున్నారు. నిరక్షరాస్యులైన మహిళా సంఘాలను ఎంచుకొని వారికి లేనిపోని విధంగా భయభ్రాంతులకు గురిచేసి అధిక నెలలో చెల్లింపులు చేసుకుంటూ ఆయా వివో ఏలు జేబులు నింపుకుంటున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇటీవల మండలంలోని ఎమ్మానగరం క్లస్టర్ పరిధిలో గల చొక్కాపు వాణి వలస గ్రామంలో జరిగిన ఈ అవినీతిను చూస్తుంటే వెలుగులో జరుగుతున్న చీకటి కోణాలు అర్థమవుతాయి. వివరాల్లోకెళ్తే గ్రామానికి చెందిన రక్షకుడు, మేరీ మాత రెండు సంఘాలకు గతంలో స్త్రీ నిధి పథకం కింద రుణాలు మంజూరు చేశారు. ఒక్కో మహిళా సంఘానికి మూడు లక్షల రూపాయలు కింద రుణం మంజూరు చేశారు. ఇందుకు సంబంధించి ఆయా సంఘంలో గల సభ్యులు ప్రతినెల 2500 రూపాయలు చెల్లించాలి. సదరు ప్రభుత్వ లెక్కల ప్రకారం సంఘంలోని రుణం తీసుకున్న వ్యక్తి సకాలంలో రుణాన్ని చెల్లించే వెసులుబాటుగా గ్రామస్థాయిలో వివో ఏ లను ఆ బాధ్యతను అప్పగించారు .అసలు అవినీతి అక్రమాలు వీరికి కనుసన్న లలోనే ప్రారంభమవుతున్నాయని మహిళా సంఘాల సభ్యులు ఆరోపిస్తున్నారు . నెలవారి పొదుపు డబ్బులను మహిళలు చెల్లిస్తున్న వాటిని సకాలంలో బ్యాంకులకు ఇవ్వకుండా అక్రమాలకు పాల్పడుతున్నారని వారు అంటున్నారు. ఇలా చేయడం మూలంగానే తమకు కొత్త రుణాలు మంజూరు కావడం లేదని ఆరోపిస్తున్నారు. వాస్తవానికి మేరీమాత, రక్షకుడు మహిళా సంఘాలు తీసుకున్న రుణానికి గాను 24 నెలల పాటు బకాయి డబ్బులు చెల్లిస్తే అప్పు క్లియర్ అవుతుంది గాని ఆ గ్రామ వివో ఏ కన్యాకుమారి చేసిన అక్రమ మూలంగా 25 నెలల పాటు చెల్లింపులు తీసుకున్నారు అంతే కాకుండా కొత్త రుణం వస్తాదని ఆశ చూపి ఒక్కో సంఘం నుంచి 50 నుంచి 70 వేల రూపాయల వరకు ఉన్నపలంగా వసూలు కూడా చేశారని సంఘ మహిళలు అంటున్నారు. అయితే తమ పాత అప్పు చెల్లించినప్పటికీ కొత్తగా స్త్రీ నిధి తప్పు రాకపోవడంతో వాస్తవ పరిస్థితులు తెలుసుకోనేందుకు సోమవారం ఆయా సంఘం మహిళలు మండల సమైక్య కార్యాలయానికి రావడంతో వాస్తవ విషయాలు బయటపడ్డాయి. రికార్డింగ్ నిర్వహణ సక్రమంగా చేయకుండా వీవోఏ కన్యాకుమారి ఇష్టానుసారంగా వ్యవహరించి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని లోన్ లగ్జరీలో గత నాలుగు నెలల నుంచి అప్పులు చెల్లింపులు జరిగినట్లు నమోదు కాకపోవడం విడ్డూరంగా ఉంది.

అంతేకాకుండా సభ్యులందరూ అదనంగా ఎందుకు ఒక నెల డబ్బులు వసూలు చేశారని ఆమెను ప్రశ్నిస్తే తిరిగి చెల్లించేస్తానని దురుసుగా సమాధానం చెప్పడం విచారకరం .ఏదేమైనా ఈ విషయంలో సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించి, జరుగుతున్న అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఒత్తిడి విద్య వద్దు.. ఆట పాటలతో ముద్దు..

## -అంగన్వాడీల్లోనూ ప్రీ స్కూల్ -ఆట పాటలతో చిన్నారులకు విద్యాభ్యాసం మా ప్రత్యేకత

**అనకాపల్లి, జూలై 22, మేజర్‌న్యూస్:** అంగన్వాడిల్లోనూ చిన్నారుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రీ స్కూల్ విధానం ఉందని, ఆట పాటలతో చిన్నారులకు విద్యాభ్యాసం నేర్పించడమే లక్ష్యంగా దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని అనకాపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి ప్రభావతి అన్నారు. సోమవారం ఆమె నేటి దినపత్రిక సూర్య ప్రతినిధితో మాట్లాడారు. పీ పీ (ప్రీ ప్రైమరీ) -1, 2 పుస్తకాలు ఉంటాయని మూడు సంవత్సరాల చిన్నారులకు పీ పీ -1 , నాలుగేళ్లు దాటిన చిన్నారులకు పీ పీ -2 ఇచ్చి అక్షరాలు, అంకెలు, జంతువులు, వాహనాల పేర్లు నేర్పుతామని, డ్రాయింగ్ బుక్స్, క్రయాన్స్ ఇచ్చి బొమ్మలు వేయడం నేర్పిస్తామని, పక్షుల ఆకారాలలో ఉన్నటువంటి బొమ్మలు



వాటితో ఆడిస్తూ శరీర భాగాలు గుర్తించడం, పజిల్ బాక్సులు ఇచ్చి ఆలోచన శక్తి పెంపొందించడం వంటివి నేర్పడం చేస్తామని

ఆ వయస్సులో చిన్నారులకు అవి సరిపోతాయని అన్నారు. ఒత్తిడి చేసి చదివించడం అలవాటు చేయకూడదని, తీవ్ర ఒత్తిడి కారణంగా పిల్లలు తీవ్ర ఆందోళనకి గురై వివిధ రకాల అనారోగ్యాలకు, వ్యాధులకు దారి తీస్తోంది అని అన్నారు.

## సూర్యతేజనగర్‌లో
# అక్రమ అంతస్తుల కూల్చివేత

(మొదటి పేజీ తరువాయి)

సూర్య తేజ నగర్ లో అదనపు అంతస్తులను కూలగొట్టారు. అదేవిధంగా రోడ్డు సైడ్ కమర్షియల్ గా మార్చిన షాపులను టౌన్ ప్లానింగ్ స్క్వాడ్ రమేష్ పర్యవేక్షణలో షాపులకు వేసిన షట్టర్లను తీసేశారు. మిగతా రెండు షాపులను షట్టర్లు వేసి తాళాలు లేకపోవడంతో షాపులు ఎదుట రమేష్ గోడ కట్టించారు. అనుమతులు లేకుండా ఇకపై అక్రమ నిర్మాణాలకు పాలు పడితే కఠిన చర్యలు తప్పవని జీవీఎంసీ , టౌన్ ప్లానింగ్ అధికారులు హెచ్చరించారు.

# వరద నీటిపై అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

వరద నీటిని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు తనకు సమాచారం అందించాలని ఆదేశించారు. వర్షానికి దెబ్బతిన్న రోడ్లకు సంబంధించిన నివేదిక అందజేయాలని ఆర్ అండ్ బి ఎస్.ఈ జాన్ సుధాకర్ ను ఆదేశించారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలపై మాట్లాడుతూ ఎల్.ఎన్. పేట తురకలకోట వద్ద కాజ్ వే దెబ్బతిన్న కారణంగా వంశధార నీరు 150 ఎకరాల్లో పంటను ముంచెత్తిందని దీనిపై స్థానిక తహసీల్దార్ తో కలసి వ్యవసాయ, వంశధార శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదిక అందజేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కే.శ్రీధర్ కు సూచించారు. జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న పారిశుద్ధ్య నిర్వహణపై జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావును ప్రశ్నించారు. సీజనల్ వ్యాధులు, ముఖ్యంగా టైఫాయిడ్ జ్వరాలు పై డిఎంహెచ్ఓ మీనాక్షిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యాన వన శాఖ, జిల్లా అటవీ శాఖల అధికారులతో తాజా పరిస్థితిని గురించి అడిగారు. సమీక్షకు జిల్లా రెవెన్యూ శాఖాధికారి ఎం.గణపతి రావు, నీటి పారుదల శాఖ ఎస్‌ఈ పొన్నాడ సుధాకర్ రావు, పశు సంవర్ధక శాఖ జేడి జయరాజు, మత్స్య శాఖ డిడి శ్రీనివాసరావు, ఉద్యానవన శాఖాధికారి అర్.వి.వి.ప్రసాద్, ఏపీఈపీడిసిఎల్ ఎస్‌ఈ కృష్ణమూర్తి, ఐసిడిఎస్ పీడీ బి శాంతి శ్రీ, సిపిఓ ప్రసన్నలక్ష్మి, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇన్చార్జి ఎస్‌ఈ జి.జె. బెనహర్ తదితరులు హాజరయ్యారు.

# వ్యాపారాల కోసమే కార్పొరేటర్లు జంప్!

(మొదటి పేజీ తరువాయి)

సృష్టిస్తామని బెదిరిస్తూ తమ పార్టీల్లోకి రావాలంటూ కవ్వింపు చర్యలకు టీడీపీ, జనసేన ఎమ్మెల్యేలు కొత్త సంస్కృతికి తెర లేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఆరు నెలలుగా జీవీఎంసీలో పాలన ఆగిపోయిందని, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెలరోజుల్లోనే కూటమి పాలన జనాలకు అర్థమైపోయిందని, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఆగస్టు 7న జరగనున్న స్థాయి సంఘం ఎన్నికల్లో వైసీపీ 10స్థానాల్ని కైవసం చేసుకుంటుందని వారు ధీమా వ్యక్తం చేశారు. వైసీపీని వీడిన వారంతా తిరిగి వచ్చేస్తారన్నారు. వెళ్లిన 12 మంది కార్పొరేటర్లలో 10మంది కొత్త వారేనని, వారిని కార్పొరేటర్లుగా గెలిపించి రాజకీయ భవిష్యత్తు కల్పించిన వైసీపీకి నమ్మక ద్రోహం చేయడం సరికాదన్నారు. వైసీపీ ఇచ్చినంత గౌరవం కూటమి ప్రభుత్వంలో ఉండదని, అక్కడున్న టీడీపీ, జనసేన నేతలకు ప్రజల నుంచే వ్యతిరేకంత ఉందని, కేవలం వ్యాపార అవసరాల కోసమే కూటమి పార్టీలో చేరడం సరికాదన్నారు. నైతిక విలువలు లేనివారిగా మిమ్మల్ని గెలిపించిన ప్రజలు ఛీ కొడతారని గుర్తు చేశారు.

**పార్టీ మారడం సరైనది కాదు**

మరో 19నెలలే పదవీ కాలం ఉన్న నేపథ్యంలో పార్టీ మారడం సరైన సంస్కృతి కాదని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలు అధిక మెజార్టీ ఇచ్చినప్పటికీ దొంగ పాలనకు తెరలేపి వైసీపీ కార్పొరేటర్లను చేర్చుకోవడం టీడీపీ, జనసేన ఎమ్మెల్యేలకు తగదని, ఇలాంటి సంస్కృతిని ప్రోత్సహించొద్దంటూ డిప్యూటీ మేయర్లు, వైసీపీ నేతలు..పార్టీ మారిన వైసీపీ కార్పొరేటర్లకు హితవు పలికారు.

# ఆధార్ స్పెషల్ క్యాంపులు వినియోగించుకోవాలి



**మెలియాపుట్టి, జులై 22, మేజర్‌న్యూస్:** ఆధార్ స్పెషల్ క్యాంపులు అందరు వినియోగించుకోవాలని మెలియా పుట్టి ఎంపీడీవో జి భాస్కరరావు అన్నారు. సోమవారం మెలియాపుట్టిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ. ఆధార్ స్పెషల్ క్యాంపులను ఈనెల 23 నుండి 27 తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు "బాల ఆధార్" లు చేయుట, 5 నుండి 7 సంవత్సరాలు మరియు 15 నుండి 17 సంవత్సరాలు గల వారికి తప్పనిసరిగా బయోమెట్రిక్స్ అప్డేట్ చేసుకోవల్సిందిగా, గత 10 (పది) సంవత్సరాల కాలంలో ఆధార్ కార్డ్ యందు పేరు, చిరునామా మరియు పుట్టిన తేదీ లలోఎటువంటి మార్పులు చెయ్యనివారు వారి ఒరిజినల్ గుర్తింపు ధృవ పత్రములతో ఆధార్ క్యాంపులలో అప్డేట్ చేసుకోవాలన్నారు. మండలంలో 21 గ్రామ సచివాలయాలలో 4 సెంటర్లలో ఆధార్ స్పెషల్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పాతపట్నంలో ప్రభుత్వ ఐటిఐ మంజూరు

## ఎమ్మెల్యే ఎంజీఆర్



**పాతపట్నం, జూలై 22, మేజర్‌న్యూస్:** రాష్ట్ర విద్యాశాఖా మంత్రి శ్రీ నారా లోకేష్ బాబుకు వినతిపత్రం ఇచ్చిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు. ఎమ్మెల్యే వినతి పై సానుకూలంగా స్పందించిన మంత్రివర్యులు. రాష్ట్రంలో అత్యంత వెనుకుబాటుకు గురైన పాతపట్నం నియోజకవర్గంను అన్ని విధాలా అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర విద్యాశాఖా మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ బాబును అసెంబ్లీలోని తన ఛాంబర్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ శ్రీ వేపాడ చిరంజీవి గారితో కలిసి విన్నవించిన పాతపట్నం గౌరవ శాసనసభ్యులు శ్రీ మామిడి గోవిందరావు గారు ఈ సందర్భంగా పాతపట్నంలో ప్రభుత్వ ఐటిఐని మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించగా సానుకూలంగా స్పందించిన మంత్రివర్యులు మంజూరు చేసే విధంగా చర్యలు చేపడతామని ఎమ్మెల్యేకు తెలిపారు.

# వర్షాకాలంలో 108 సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి డివిజనల్ అధికారి జి జగన్



**పాతపట్నం, జూలై 22, మేజర్‌న్యూస్:** 108 అడిట్ లో భాగంగా వర్షాల కారణంగా మరింత అప్రమత్తంగా ఉండాలని, ఈ కాలంలో పిడుగుపాటు, పాముకాట్లు మరియు రోడ్డు ప్రమాదములు ఎక్కువగా జరుగుతున్నాయి కావున కాల్ వచ్చిన తక్షణమే పేషెంట్ వద్దకు చేరుకోవాలని, మరింత బాధ్యతగా డ్యూటీ చేయాలని, వెహికల్స్ లో మందులు మరియు పరికరాలు ఎప్పటికప్పుడు సరి చూసుకోవాలని ఆడిట్ చేసిన డివిజనల్ అధికారి జి.జగన్ పలు సూచనలు ఇచ్చారు. విధులలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కె.ఆఫీస్ మరియు పైలట్ సిహెచ్.చిన్న ఉన్నారు.

## రోటరీ క్లబ్ సెంట్రల్ ఆధ్వర్యంలో ఓల్డ్ ఏజ్ హెూమ్ సేవలకు శ్రీకారం



**శ్రీకాకుళం, జూలై 22, మేజర్‌న్యూస్:** రోటరీ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ సేవలు విస్తృతం చేస్తామని నూతన కె.ఎన్.వి.దుర్గారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రోటరీ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ సంస్థ నూతన కార్యవర్గం స్థానిక ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా జరిగాయి. పూర్వపు డిస్ట్రిక్ట్ గవర్నర్ జి.విశ్వనాధ్, నూతన అధ్యక్ష్యులను అందరికీ పరిచయం చేస్తూ, సేవలు విస్తృతం కావాలని అన్నారు. రోటరీ క్లబ్ సెంట్రల్ శ్రీకాకుళం నూతన అధ్యక్ష్యులు కె.ఎన్.వి.దుర్గారావు, సెక్రటరీగా కె.నాగేశ్వరరావులచే ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం నూతన అధ్యక్ష్యులు మాట్లాడుతూ, రోటరీ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ సంస్థ ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో ఒక ఓల్డ్ ఏజ్ హెూం భవనాన్ని నిర్మించి, సేవలందిస్తామని, నడకకే ప్రాధాన్యత కాకుండా అనేక సేవా కార్యక్రమాలలో ముందుండి నడిపిస్తూ, సుందర శ్రీకాకుళంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఇందులో భాగంగా పలు స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులకు, ప్రముఖులకు జ్ఞాపికను అందింకందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వి. రజనీకాంత్, డా.కె.సోమేశ్వరరావు, వి.వి.గోవింద రాజులు,వై. మురళీ మోహన్ రావు, కోరాడ.హరిగోపాల్, ఎం.నాగేశ్వరరావు, బి.భరత్ భూషణ్, ఏ.రఘు, వాకర్స్ క్లబ్ ప్రతినిధి శాశపు.జోగినాయుడు తోపాటు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## వీర జవాన్లకు ఏ.ఐ.వై.ఎఫ్ ఘన నివాళి



**నరసన్నపేట, జూలై 22, మేజర్‌న్యూస్:** అమరులైన జవానులకు నివాళు లర్పించిన ఏఐవైఎఫ్.భారతదేశ సరిహద్దులలో జవాన్లుగా ఉన్న శ్రీకాకుళం జిల్లాకు చెందిన డొక్కరి రాజేష్, సనపల జగదీశ్వర రావు లు ఉగ్రవాదుల దాడిలో మరణించడం చాలా బాధాకరమైన విషయమని , మరణించిన జవాన్లకు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నరసన్నపేట మండల కేంద్రంలో స్థానిక సాయి రత్న ఐటిఐ కళాశాల వద్ద వీర జవాన్లల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు లు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలను అర్పించిన శ్రీకాకుళం జిల్లాకు చెందిన జవాన్లు సంతబొమ్మాలి మండలం చెట్ల తాండ్ర గ్రామానికి చెందిన డొక్కరి రాజేష్, నందిగాం మండలం వల్లభ రాయుడు పేట గ్రామానికి చెందిన సనపల జగదీశ్వరరావు కుటుంబాలకు తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని, చనిపోయిన కుటుంబాలకు ఒక్కొక్కరికి 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని అలాగే వాళ్ల కుటుంబంలో ఉన్న వ్యక్తులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం భారతదేశ జవానులపై జరుగుతున్న ఉగ్ర దాడులపై పూర్తిస్థాయిలో కేంద్ర హెూం శాఖ మంత్రి బాధ్యత వహించాలని మరలా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు కోరారు. ఈ సంఘటనపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మరణించిన జవాన్లకు పూర్తిస్థాయిలో అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గ ఏఐవైఎఫ్ నాయకులు వంశీ, జగన్నాథం, భవాని శంకర్, జగదీష్, రాము, సాంబశివరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఆధార్ నమోదు ప్రక్రియ

### మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్

**పార్వతీపురం, జూలై 22, మేజర్‌న్యూస్:** మంగళవారం నుండి ఈ నెల 27వ తేదీ వరకు కొత్తగా ఆధార్ నమోదు ప్రక్రియ 0బి5, కాలేజీ పిల్లలకు అందుబాటులోకి సచివాలయ కేంద్రాల సిబ్బంది ద్వారా తీసుకొస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని నలుమూలలా ఉన్నటువంటి ఎంపిక చేసిన సచివాలయ కేంద్రాలు, కళాశాల ఆవరణలో నమోదు కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఆయా వర్గాల ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆధార్ నమోదుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా చర్చి వీధి సచివాలయం, వాసవి జూనియర్ కళాశాల, గాంధీనగర్ సచివాలయం కొత్త బెలగాం సచివాలయం కొత్తవలస సచివాలయం మేదర వీధి సచివాలయంలో ఆధార్ నమోదు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

## సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు చర్యలు

### ఎంపిడిఓ



**బొబ్బిలి, జూలై 22, మేజర్‌న్యూస్:** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ పి. రవికుమార్ సంబంధించిన పంచాయతీ కార్యదర్శుల ను ఆదేశించారు.ఈ మేరకు సోమవారం మండలం పరిషత్ సమావేశం హాలులో పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది తో సీజనల్ వ్యాధులు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పై ప్రజల కు అవగాహన కలిగించేందుకు కృషి చేయాలని కోరారు. మంచి నీటి ట్యాంకులు లో క్లోరినేషన్ చేయించాలని తెలిపారు. అలాగే కాలువల్లో పూడికలు తీయించడం, బ్లీచింగ్ వెద జల్లడం, మంచి నీటి బోర్లు వద్ద మురుగు నీరు లేకుండా చూడాలని సంబంధించిన అధికారులు, సిబ్బంది ని కోరారు. ఈ కార్యక్రమంలో పక్కి పిరిడి పిహెచ్ సి వైద్యాధికారులు, ఆయా పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ఏవోకు అదనపు బాధ్యతలు



**పార్వతిపురం రూరల్, జూలై 22, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ కార్యాలయంలో ఏవో గా విధులు నిర్వహిస్తున్న జీవి రమణ మూర్తికి ఈ ఓ పి ఆర్ డి గా అదనపు బాధ్యతలు అప్పగించారు. పిఓపిఆర్డి స్థానం భర్తీ ఎప్పుడు అన్న శీర్షిక ఇటీవల సూర్య దినపత్రికలో పరిచరితమైన సంగతి తెలిసిందే. దీనిపై స్పందించిన ఉన్నతాధికారులు ఏవోకు అదనపు బాధ్యతలు అప్పగించడంతో ఆయన సోమవారం విధుల్లో చేరారు. ప్రస్తుతం మండలంలో పారిశుధ్య పక్షోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శి తో సమావేశ నిర్వహించి దిశ నిర్దేశం చేశారు.

# ప్రభుత్వ భూములు, నిర్వాసితుల భూముల్లో ఆక్రమణలు తొలగించాలి

### డి ఆర్ ఓ జి కేశవ నాయుడు



**పార్వతీపురం,జూలై 22, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ భూములు, ప్రభుత్వం తోటపల్లి నిర్వాసితులకు కేటాయించిన భూముల్లో ఆక్రమణలను తక్షణమే తొలగించాలని మండల రెవిన్యూ అధికారులను జిల్లా రెవిన్యూ అధికారి జి. కేశవ నాయుడు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయ స్పందన హాల్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన అర్జీలపై సంబంధిత అధికారులు తక్షణమే పరిష్కారించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో 69 అర్జీలు అందాయి. అర్జీల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పార్వతీపురం మండలం అడ్డాపుశీల పంచాయతీ బంటువానివలస గ్రామం నుండి పెంట సీతంనాయుడు ప్రభుత్వం తోటపల్లి నిర్వసితులకు కేటాయించిన భూములలో మిత్రా రియల్ ఎస్టేట్ వారు అక్రమంగా నిర్మాణాలు చేపడుతునారని, అన్యాయాన్ని నిలదీస్తే అంతు చూస్తామని బెదిరిస్తున్నారని న్యాయం చేయాలని దరఖాస్తు చేశారు. పార్వతీపురం మండలం నర్సిపురం గ్రామంలో రైతుల పొలాలు రైల్వే 3వ లైను నిర్మాణం కొరకు తీసుకోవడం జరిగిందని, దానివలన గ్రామంలో రైతులు పొలాలకు వెళ్లడానికి మార్గం లేక ఇబ్బంది పడుతున్నారని జి. వెంకటరమణ, గ్రామస్తులు దరఖాస్తు చేసుకున్నారు సీతానగరం మండలం అయ్యప్ప పేట గ్రామానికి చెందిన ఎం.సత్తమ్మ రైతు భరోసా మంజూరు చేయాలని కోరారు. సీతంపేట మండలం కోడిశ గ్రామానికి చెందిన ఎస్. కృష్ణ తన యొక్క కుమార్తె క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుందని ప్రభుత్వం వారు ఆర్థిక సాయం చేయాలని కోరారు. వీరఘట్టం మండలం కంబర గ్రామానికి చెందిన జి. శ్రీవిద్య పార్వతీపురం, హార్టికల్చర్ కాలేజీలో డిగ్రీ పూర్తి చేశానని 2020-2024 సంవత్సరం సంబందించిన విద్యా దీవెన,వసతి దీవెన డబ్బులు నా అకౌంట్ కి జమ కాలేదని వినతిపత్రం సమర్పించారు. పార్వతీపురం మండలం బందలుప్పి గ్రామానికి చెందిన కె.త్రినాధరావు విభిన్న ప్రతిభావంతుడునని పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. జియ్యంవలస మండలం అర్నాడ రెవిన్యూ భూమిలో భూమి మ్యూటేషన్ కోసం మూడు సార్లు దరఖాస్తు సమర్పించినా సమస్య పరిష్కారం కాలేదని దరఖాస్తు చేశారు. మక్కువ మండలం శంబర గ్రామానికి చెందిన ఎస్. కావ్య తండ్రి మరణించినందు వలన ఇంటి దగ్గర చదువుకునే అవకాశం లేక ఎనిమిదవ తరగతి చదువుకొనుటకు గురుకుల పాఠశాలలో గాని కస్తూర్బాయి పాఠశాలలో గాని సీటు ఇప్పించవలసిందిగా వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి

### అన్ని వ్యాధులకు మందులు అందుబాటులో ఉండాలి

### వైద్యాధికారులు సిబ్బంది అప్రమత్తత అవసరం :జిల్లా కలెక్టర్

**సాలూరు, జూలై 22, మేజర్‌న్యూస్:** సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, అన్ని వ్యాధులకు సరిపడా మందులు అందుబాటులో ఉంచడంతోపాటు వైద్యాధికారులు సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండి సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ వైద్యులకు సూచించారు. సోమవారం సాలూరులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించుటకు విచ్చేసిన జిల్లా కలెక్టరు సాలూరు ఏరియా హాస్పిటల్ ను తనిఖీ చేశారు. చికిత్స పొందుతున్న చిన్నారులు, పెద్దలతో మాట్లాడారు. వైద్య సేవల పట్ల ఆరా తీశారు. . ఏరియా ఆసుపత్రి పరిధిలో రక్తహీనత సమస్యలపై ఆరా తీసారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ రక్త నమూనా సేకరించి రక్త హీనతను పరిశీలించాలని ఆయన ఆదేశించారు. రక్త హీనత నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. గర్భిణీలలో రక్త హీనతపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తద్వారా ప్రసవ సమయంలో ఇబ్బందులు రాకుండా చూడవచ్చని చెప్పారు. చిన్నారుల్లో సైతం రక్త హీనత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అంగన్వాడీలలో చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టిక ఆహారం విధిగా అందాలని, దీనిని పక్కాగా పర్యవేక్షణ చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయని ఆయన అన్నారు. రక్తదాన శిబిరాలు నిర్వహించి సేకరిస్తామని ఆయన పేర్కొన్నారు. . రక్త నిధి కేంద్రాలు ఎక్కువ ఏర్పాటుకు ప్రయత్నిస్తామని ఆయన అన్నారు. సాలూరులో ప్రస్తుతం 50 పడకలు ఉన్నాయని, వంద పడకలకు పెంచడం జరిగిందని, నిర్మాణాలు జరుగుతున్నాయని చెప్పారు. నిర్మాణాలు త్వరగా పూర్తి చేయుటకు



చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. రోగుల తాకిడి ఎక్కువగా ఉన్నందున తాత్కాలిక షెడ్ ను రూ.10 లక్షలతో నిర్మించుటకు మంజూరు చేశారు. రోగులకు మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలని, మందులు సమయానికి ఇవ్వాలని ఆదేశించారు. మలేరియా, డెంగ్యూ వ్యాధుల పట్ల ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టే క్రమంలో పరి శుభ్రతపై అవగాహన కల్పించి అప్రమత్తం కావాలన్నారు. క్షేత్రస్థాయిలో మెరుగైన వైద్యం అందించి రిఫరల్ పరిస్థితిని నివారించే బాధ్యత వైద్యాధికారులు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శివ కుమార్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముంపుకు గురి అయిన వరి నారుమళ్ళ క్షేత్ర పరిశీలన



**నరసన్నపేట, జూలై 22, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం పల్లిపేట, ఈదులవలస గ్రామాల్లో అధిక వర్షాలకు ముంపుకు గురి అయిన పొలాల క్షేత్ర పరిశీలనలో రాగోలు వ్యవసాయ పరిశోధనా స్థానం అధిపతి పి. ఉదయబాబు, ఆమదాలవలస కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి భాగ్యలక్ష్మి, వ్యవసాయ సహాయ సంచాలకులు రవీంద్రభారతి, మండల వ్యవసాయ అధికారి పి.చిరంజీవి, గ్రామ వ్యవసాయ సహాయకులు గణేష్, పవిత్ర పాల్గొని, రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.మునిగిన వరి పొలాల్లో పాటించవలసిన యాజమాన్య పద్ధతులను వివరిస్తూ ప్రస్తుతం అల్పపీడనం వలన కురుస్తున్న అధిక వర్షాలకు వివిధ దశలలో ఉన్న వారి పంట ముంపుకు గురి అవుతుంది. మన రాష్ట్రంలో జూన్ జులైలో విత్తిన పొలాలు నారుమడి దశలో, నేరుగా విత్తిన పొలాలు మొలక దశ నుండి మొక్క దశలో ఉన్నాయి. వర్షాలకు నారుమడిలో విత్తనం చల్లిన 2-3 రోజుల వయసులో 3 రోజుల కన్నా ఎక్కువ నీట మునిగితే మొలక శాతం గణనీయంగా తగుతుంది. వీలైనంత త్వరగా నీరు బయటకు తీసి వేయాలి. విత్తన 7 నుండి 30 రోజుల మధ్యలో నారు 5 రోజుల కన్నా ఎక్కువ మునిగితే నారు దెబ్బతినే అవకాశం ఉంది. మునిగిన నారు మడి లో నుండి నీరు 5 రోజుల లోపు నీరు పూర్తిగా బయటకు తీసి వేసిన తర్వాత, 5 సెంటల నారుమాడికి 1 కిలో యూరియా o1 కిలో పొటాష్ వేసుకోవాలి.1 గ్రా కార్బండిజం లేదా 2 గ్రా. కార్బండిజం o మాంకోజోబ్ పిచికారి చేయాలని,పిలకలు దశలో వారి పంట మునిగితే నీరు బయటకు పోయిన తరువాత ఎకరానికి 20 కిలోలు యూరియాం20 కిలోల పొటాష్ అదనంగా వేసుకోవాలని ఈ రకంగా రైతులు చేస్తే నష్ట శాతాన్ని తగ్గించవచ్చునని వ్యవసాయ అధికారులు అన్నారు.

# రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

### నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు

**శ్రీకాకుళం, జూలై 22, మేజర్‌న్యూస్:** రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, నీటి ముంపునకు గురైన పంటపొలాల గురించి ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే గొండు శంకర్ సతీమణి, నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్ కోరారు. నియోజకవర్గంలో కురిసిన ఎడతెరిపిలేని వర్షాల కారణంగా పంటపొలాలు నీటిముంపునకు గురైన నేపథ్యంలో స్వాతి శంకర్ ఆధ్వర్యంలో వ్యవసాయధికారులు, శాస్త్రవేత్తల బృందం సోమవారం పర్యటించింది. గార మండలం అంపోలు పరిధిలోనూ, గ్రామీణ మండలం కిష్టప్పపేట గ్రామంలోనూ రైతులతో కలసి పర్యటించిన వారు నీట మునిగిన పంటపొలాలను సందర్శించి పరిశీలన చేపట్టారు. రైతులు తీసుకోవాల్సిన సస్య రక్షణ చర్యలను వారికి వివరించారు. ఈ సందర్భంగా స్వాతి శంకర్ మాట్లాడుతూ రైతులకు భరోసా కల్పించారు. ఖరీఫ్ ప్రారంభంలోనే అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షాలకు పంట నీట మునిగిందని, అయితే ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. ప్రభుత్వం



అన్నివిధాలా రైతాంగానికి అండగా ఉంటుందని, శాస్త్రవేత్తల సూచనలు పాటించి నష్టాన్ని నివారించుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో స్వాతి శంకర్ వెంట వ్యవసాయ శాఖ ఏ. డి., గార వ్యవసాయధికారి, ఆమదాలవలస కృషి విజ్ఞాన కేంద్రం, రాగోలు వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

# ప్రజా వినతుల పరిష్కార వ్యవస్థకు 149 వినతులు

### -జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

### -వినతులకు గడువు లోగా పరిష్కరించాలి



**విజయనగరం బ్యూరో, జూలై 22, మేజర్‌న్యూస్:** అధికారులు ఏ రోజు వినతులు ఆ రోజే చూడాలని, నాట్ వ్యూ ఉండకూడదని , అలాగే వచ్చిన వాటిని గడువు లోగా నే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజా వినతుల పరిష్కార వ్యవస్థకు వివిధ సమస్యలపై ప్రజల నుండి వినతులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు రీ ఓపెన్ అయిన వాటిని కూడా నిర్దేశిత గడువు లోగా పంపాలని, ఆన్లైన్ లో ఏ స్టేజి లో కూడా పెండింగ్ కనపడకూడదని అన్నారు. సోమవారం వివిధ సమస్యలపై ప్రజల నుంచి 149 వినతులు అందాయి. కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన వినతుల స్వీకరణ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ కార్తీక్, డి.ఆర్.ఓ. ఎస్.డి.అనిత వినతులు స్వీకరించారు. రెవిన్యూ శాఖ సమస్యలపై 75, డి.ఆర్.డి.ఏ. కు సంబంధించి 14, జిల్లా పంచాయతీ శాఖ కు 10, వైద్య శాఖ కు సంబంధించి 06, మున్సిపల్ శాఖకు 11 చొప్పున అందగా మిగిలినవి ఇతర శాఖలకు సంబంధించిన వినతులు అందాయి.

# ముఖమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు ను కలిసిన బేబీ నాయన

### పారాది వంతెనకు నిధులు మంజూరు కోసం వినతి

**విజయనగరంబ్యూరో, జూలై 22, మేజర్‌న్యూస్:** రెండు రాష్ట్రాలను మరియు రెండు జిల్లాలను అనుసంధానం చేసే వేగావతి నది మీద పారాది బ్రిడ్జి త్వర తగిన పూర్తి చేయాడానికి నిధులు విడుదల చేయాలని కోరుతూ బొబ్బిలి శాసన సభ్యులు ఆర్.వి.ఎస్.కే.కే. రంగారావు ముఖ్యమంత్రి శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు గారికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అమరావతి సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని సోమవారం కలిసి ఒక నివేదిక అందజేశారు. అదే విధంగా బొబ్బిలి- తెర్లాం రోడ్డు , పినపెంకి-ఆకులకట్ట రోడ్డు మరమ్మతులకు నిధులు విడుదల చేయాలని కూడా ముఖ్యమంత్రివర్యులకు వినతి పత్రం సమర్పించడం జరిగిందని శాసన సభ్యులు తెలిపారు.



## డ్రాప్‌అవుట్‌లో ఒక్క విద్యార్థి ఉండరాదు



**నరసన్నపేట, జూలై 22, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలంలో ఉన్న అన్ని ప్రైవేట్ స్కూలుల యాజమాన్యాలు ప్రధానోపాధ్యాయులతో మండల విద్యాశాఖ అధికారులు అత్యవసర సమావేశం నిర్వహించారు. వివిధ పాఠశాలల నుండి ప్రైవేట్ పాఠశాలల్లో చేరిన విద్యార్థుల అన్ని వివరాలతో కూడిన వివరాలను యుడైస్ లో పూర్తి చేయవలెనని, ఏ ఒక్క విద్యార్థి డ్రాప్ అవుట్ లో ఉండకూడదని సూచించారు. డ్రాప్ అవుట్ లో ఉన్న పిల్లలు వివరాలను అన్ని స్కూల్లో ప్రధానోపాధ్యాయులు తక్షణమే విద్యార్థుల చేరిన పాఠశాలలో ఎన్రోల్మెంట్ కొనసాగించవలసిందిగా సూచించడమైనది. వెంటనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రవేట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.

## సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలి

### ఎంపిడిఓ

**బొబ్బిలి, జూలై 22, మేజర్‌న్యూస్:** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ పి. రవికుమార్ సంబంధించిన పంచాయతీ కార్యదర్శుల ను ఆదేశించారు.ఈ మేరకు సోమవారం మండలం పరిషత్ సమావేశం హాలులో పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది తో సీజనల్ వ్యాధులు పై సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పై ప్రజలకు అవగాహన కలిగించేందుకు కృషి చేయాలని కోరారు. మంచి నీటి ట్యాంకులు లో క్లోరినేషన్ చేయించాలని తెలిపారు. అలాగే కాలువల్లో పూడికలు తీయించడం, బ్లీచింగ్ వెద జల్లడం, మంచి నీటి బోర్లు వద్ద మురుగు నీరు లేకుండా చూడాలని సంబంధించిన అధికారులు, సిబ్బంది ని కోరారు. ఈ కార్యక్రమంలో పక్కి పిరిడి పిహెచ్ సి వైద్యాధికారులు, ఆయా పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎం లు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా సాగుతున్న వరి ఉబాలు

### -పనుల్లో నిమగ్నమైన రైతులు

### -రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు



**బొబ్బిలి, జూలై 22, మేజర్‌న్యూస్:** బొబ్బిలి మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వలన పొలాల్లో చెరువుల్లో నీరు చేరటంతో జోరుగా వరి ఉబాలు జరుగుతున్నాయి. వరి నాట్లు వేసే పనిలో రైతులు నిమగ్నమయ్యారు. ఈ ఖరీఫ్ సీజన్ లో వరి విత్తనాలు వేగంగా నాటటంతో వరి ఆకులు ఏపుగా పెరిగి ఉడుపులు ఉడిచేందుకు సిద్ధంగా ఉన్నాయి. అందువలన రైతులు దమ్ములు పెట్టడం మొదలుపెట్టారు. గత కొద్ది రోజుల క్రితం వరకు వరుణుడు కరుణించక పోవడంతో రైతులు వరుణుడు కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూశారు. ప్రస్తుతం వర్షాలు కురవడంతో రైతులు ఉబాలు నాటే పనిలో తల మునకలఅతున్నారు. అయితే ఒకేసారి రైతులందరూ వరి ఉబాలు జరపడం వలన ట్రాక్టర్లు కు, కూలీలకు గ్రామాల్లో భలే గిరాకీ ఏర్పడింది. దమ్ము పెట్టటానికి ట్రాక్టర్ కు గంటకు వెయ్యి రూపాయలు ఇస్తున్న సమయానికి దొరికిన దాఖలాలు లేవు. అలాగే ఉడుపులు ఉడిసే మహిళలకు కూలీ 400 రూపాయలు చొప్పున రైతులు ఇస్తున్న దొరకటం గగనమవుతుంది. దీంతో రైతులు ఇతర గ్రామాలకు వెళ్లి కూలీలను వెతుక్కోవలసిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం వరి ఉబాలు మమ్మురంగా తదితర తదితర గ్రామాల్లో జరుగుతున్నాయి. ఏది ఏమైనా ఆదివారం నుండి వరి ఉబాలు మమ్మురంగా జరుగుతున్నాయని చెప్పవచ్చు.

## పోలవరం ఇక శరవేగం

### జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్.పాటిల్ తో రామ్మోహన్ నాయుడు గారు భేటీ



**న్యూఢిల్లీ, జూలై 22, మేజర్‌న్యూస్:** పోలవరం అదుగో ఇదిగో అంటూ గడిచిన ఐదేళ్లు గత ప్రభుత్వం కబుర్లతో కాలక్షేపం చేసిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు దుయ్యబట్టారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి రామానాయుడు, కేంద్ర ఉక్కు శాఖ మంత్రి శ్రీనివాస్ వర్మతో కలసి ఆయన కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి ఆర్ పాటిల్ తో సోమవారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయడంలో కేంద్ర ప్రభుత్వం ఎంతగానో సహకరిస్తుందని ఈ సమావేశం అనంతరం రామ్మోహన్ నాయుడు నాయుడు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సంయుక్త నాయకత్వంలో ఈ ప్రాజెక్ట్ ను నిర్దేశిత వ్యవధిలోగా రానున్న రెండేళ్లలోనే విజయవంతంగా పూర్తి చేస్తామని గట్టి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడం ఎంతో ముఖ్యమని, ఈ ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేసేందుకు అవసరమైన ఆర్థిక, సాంకేతిక సహకారం అందించాలని కేంద్రాన్ని అభ్యర్థించినట్లు వివరించారు. 2014-2019 మధ్య ప్రాజెక్ట్ వేగవంతమైన పురోగతిని సాధిస్తే.. పట్టాలెక్కిన పనులను సైతం రివర్స్ టెండరింగ్ పేరుతో గత ప్రభుత్వం 2019-2024 మధ్య తీవ్ర ఒడిదుడుకులకు గురి చేసిందని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ బహుళార్థ సాధక ప్రాజెక్టు పూర్తి చేయడానికి దృష్టి సారించారని వివరించారు. ప్రస్తుత నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు అత్యంత ప్రాధాన్యతతో ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కట్టుబడి ఉందని రామ్మోహన్ నాయుడు మరోసారి ఉద్ఘాటించారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**విజయనగరం బ్యూరో, జూలై 22, మేజర్‌న్యూస్:** ఈరోజు గాయత్రి హాస్పిటల్ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు సహకారంతో శ్రీశ్రీ కోచింగ్ సెంటర్ అధినేత పోట్టా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ ఎం జై చంద్ర నాయుడు, గాయత్రి హాస్పిటల్ ఎండి డాక్టర్ జిబి వెంకట్, పాల్గొని రక్తదాతలను అభినందించారు, రక్తదాన శిబిరాల నిర్వహిస్తున్న పొట్ట శ్రీనివాసరావు గారిని అభినందిస్తూ రక్తదానం ప్రాణదానంతో సమానమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధి ఎం రాము వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం 48 మంది రక్తదానం చేశారు.

# పార్కు స్థలం అభివృద్ధి చెయ్యండి

## జోనల్ కమిషనర్‌కి వినతి



**భీమునిపట్నం, జూలై 22, మేజర్‌న్యూస్:** భీమిలి శాసనసభ్యులు, మాజీ మంత్రి వర్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జి.వి.యం.సి. 4వ వార్డు కె.నగరపాలెంలో ఉన్న పార్కు స్థలంలో అభివృద్ధికి నిధులు మంజూరు కొరకు జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసిన 4వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాసి నరసింగరావు, కె.నగరపాలెం సీనియర్ నాయకులు పోతిన అప్పలరాజు,యువ నాయకులు పాసి త్రినాథ్ కుమార్,భీమిలి నియోజకవర్గం ఐటిడిపి అధ్యక్షులు మరుపిళ్ళ రాజేంద్రప్రసాద్, తొత్తడి సూర్య,నాగోతి ఏడుకొండలు పాల్గొనడం జరిగింది.

# వర్షాకాలం విషసర్పాలతో అప్రమత్తంగా ఉండాలి

## : ఏ ఎమ్ ఓ హెచ్



**గాజువాక, జూలై 22, మేజర్‌న్యూస్:** వర్షాకాలం విష సర్పాలతో అప్రమత్తంగా ఉండాలని జీవీఎంసీ జోన్ 6 కార్యాలయం సహాయ వైద్య అధికారి డాక్టర్ ఎస్ కిరణ్ కుమార్ అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ సెక్టర్ 6 లో స్నేక్ క్యాచర్ కిరణ్ 6 అడుగుల కొండచిలువను పట్టుకున్నారు. జీవీఎంసీ జోనల్ సహాయ వైద్యాధికారి కొండచిలువను పరిశీలించి పామును రెండు రోజులు స్నేక్ క్యాచర్ పర్యవేక్షణలో ఉంచి తరువాత పామును సురక్షిత ప్రాంతాల్లో వదిలిపెట్టవచ్చునని స్నేక్ క్యాచర్ కిరణ్ కు తెలిపారు. ఈ సందర్భంగా సహాయ వైద్యాధికారి మాట్లాడుతూ వర్షాకాలం విష సర్పాలతో జాగ్రత్తగా ఉండాలని పాములు వచ్చాయని భయపడి వాటిని చంపకూడదని స్నేక్ క్యాచర్ కిరణ్ కు ఈ క్రింది నెంబర్ కు ఫోన్ చేసి తెలపడం ద్వారా 8866368899 పాములను పట్టుకొని సురక్షిత ప్రాంతాలకు స్నేక్ క్యాచర్లు తరలిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి జోనల్ కార్యాలయం ఈఈ ప్రసాద్ బాబు, ఏపీడి రాము, జోనల్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# తహసీల్దార్ రమణారావు ఘనంగా వీడ్కోలు



**రావికమతం, జూలై 22, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బదిలీపై ఇక్కడికి వచ్చిన తాసిల్దార్ రమణారావు సోమవారం సొంత జిల్లా శ్రీకాకుళం నకు తిరిగి వెళుతున్నారు. ఈ సందర్భంగా రావికమతం రెవిన్యూ సిబ్బంది సోమవారం ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎండిఓ భానోజీ రావు మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో విధులు నిర్వహించడం ప్రభుత్వ అధికారులకు కత్తి మీద సామన్నారు.ఇటువంటి క్లిష్ట పరిస్థితిలో తాసిల్దార్ గా విధులు చేపట్టిన నాటి నుంచి ఎటువంటి, ప్రలోభాలు, సిఫార్సులు కు లొంగకుండా, అన్ని పార్టీల నాయకులకు సమ ప్రాధాన్యత ఇవ్వడం వలన ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేయని గుర్తు చేశారు. ఎన్నికల అనంతరం తన అనుభవాన్ని జోడించి మండలంలో అన్ని వర్గాల వారికి రెవెన్యూ సంబంధిత సమస్యలు పరిష్కరించి మంచి అధికారిగా ఇటు ప్రజలలోను అటు అధికారులలోను మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. అనంతరం సన్మాన గ్రహీత తాసిల్దార్ రమణారావు మాట్లాడుతూ ఇక్కడ విధులు నిర్వహించింది కేవలం 6 నెలలు అయినప్పటికీ రాజకీయ నాయకులు, అధికారులు, ప్రజలతో విడదీయరాని అనుబంధం ఏర్పడిందన్నారు. ఉద్యోగ ధర్మంలో బదిలీలు తప్పనిసరి అయినందున అయిష్టంగానే వెళుతున్నానన్నారు. ఇ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, మండలంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై భారీ స్క్రీన్ తో అవగాహన కల్పించిన ఆనందపురం పోలీసులు



**అనంతపురం, జూలై 21, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం వేములవలస జంక్షన్ లో ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డుప్రమాదాలపై భారీ స్క్రీన్ తో ప్రమాదన కారణమైన వీడియోలను ప్రదర్శన చేస్తూ వాహనాలకు రేడియం స్టిక్కర్ల పెట్టు కోవాలని రోడ్డుకు ఇరువైపులా చూసుకొని రోడ్డు దాటాలని మద్యం తాగి వాహనాల నడపకూడదని రోడ్డు పక్కన, వాహనాలు పార్కింగ్ చేయకూడదని వాహనాల నిలిపేటప్పుడు పార్కింగ్ స్థలంలోనే వాహనాలు పార్కింగ్ చేయాలని తద్వారా ప్రమాదాలుతగ్గించ వచ్చని మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఆటో డ్రైవర్లు పరిమితికి మించి పాసింజర్లుని ఎక్కించకూడదని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఆనందపురం ట్రాఫిక్ పోలీస్ వారు, అవగాహన కల్పించారు

# రావణపల్లి రిజర్వాయర్‌కు గండి

## తక్షణ చర్యలు చేపట్టిన ఆర్డీఓ జయరాం

**నర్సీపట్నం, జూలై 22, మేజర్‌న్యూస్:** గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టులు లోకి వరద నీరు చేరటంతో రిజర్వాయర్ల నీటిమట్టం భారీగా పెరిగింది. రావణా పల్లి రిజర్వాయర్ కు సోమవారం సాయంత్రం గట్టుకు గండి పడింది. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ఈ రిజర్వాయర్ లో పూర్తిస్థాయి నీటి మట్టం కు చేరింది. ఈ రిజర్వాయర్ కి గేట్లు లేవు. దీంతో అదనంగా చేరే వరదనీరు పొర్లు కట్టు ద్వారా బయటకు పోతుంది. వర్షపు నీరు కాలువల ద్వారా ప్రవహిస్తుంది. అయినప్పటికీ భారీ వర్షాలతో కొండ ప్రాంతాల నుండి రిజర్వాయర్ లోకి వరద నీరు చేరడంతో ఉధృతికి రిజర్వాయర్ గట్లు బలహీనపడ్డా యి. సమాచారాన్ని తెలుసు కొన్న వెంటనే ఆర్డీఓ హెచ్. వి. జయరాం, పోలీసులు, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి హుటాహుటిన గండిపడిన ప్రదేశానికి చేరుకున్నారు. ట్రాక్టర్ల ద్వారా మట్టిని తీసుకొచ్చి దగ్గరుండి ఇసుక బస్తాలతో గండిని పూడ్చివేశారు. ఆర్డీవో చొరవ తీసుకోకపోతే ప్రమాదం జరిగి ఉండేదని అక్కడ రైతులు తెలిపారు. ఆర్డీఓ వెంట నర్సీట్నం, గబ్బాడ, రావణా పల్లి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు రాజబాబు, గవిరెడ్డి వెంకటరమణ తదితరులు సహకారం అందించారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి రుణాలు మంజూరు చేయాలి

**అనకాపల్లి, జూలై 22, మేజర్‌న్యూస్:** మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడం కోసం ప్రభుత్వం రుణాల మంజూరు చేయలవసిందిగా బ్యాంకర్లను అదేశించిందని, అందులో భాగంగా మహిళలకు వివిధ పథకాల పై రుణాలు మంజూరు చేయాలని అనకాపల్లి డీఆర్డిఎ పీడీ శచీదేవి అన్నారు. డీఆర్డిఎ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన వివిధ బ్యాంకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళల అభ్యున్నతి, ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రుణ పథకాలను ఏర్పాటు చేశాయని అన్నారు. వాటి ద్వారా ఈ ఏడాది జిల్లాలో సుమారు 6 వేల మంది మహిళల చిన్న చిన్న వ్యాపారాలు చేస్తున్నావరికి వ్యక్తిగత రుణాలు మంజూరు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. స్వయంగా వ్యాపారాలు, వివిధ చిన్నతరహా పరిశ్రమలు తదితర వ్యాపార వ్యవహారాలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేస్తారని అన్నారు. రూ.లక్ష నుంచి 10 లక్షల వరకు రుణాలు వాటి అర్హత, సామర్థ్యం వంటి వాటిని ఆధారంగా చేసుకొని పొందవచ్చునని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే బ్యాంకర్లు వివిధ డ్వాక్రా సంఘాలు రుణాలు మంజూరు చేసే



విషయంలో ఖచ్చితంగా ఏపీఎం, డ్వాక్రా సీసీల అథొరైజషన్ తో రుణాలు మంజూరు చేయాలని, అర్హత లేని డ్వాక్రా గ్రూపు, మహిళలకు రుణాలు చేస్తే డీఆర్డిఎ పరిధిలోకి తీసుకోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో వివిధ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

# తుమ్మపాలలో డెంగ్యూపై అవగాహన ర్యాలీ



**అనకాపల్లి, జూలై 22, మేజర్‌న్యూస్:** డెంగ్యూ వ్యతిరేక మసోత్సవాల (జూలై 1 నుంచి 31 వరకు)లో భాగంగా అనకాపల్లి మండలంలోని తుమ్మపాల మేజర్ పంచాయతీలో సోమవారం డెంగ్యూ పై అవగాహన ర్యాలీను నిర్వహించారు. గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు జిల్లా పంచాయతీ అధికారిణి శిరీష రాణి ఆదేశాలతో గ్రామ పంచాయతీ లో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపడుతున్నామని ఎక్కడ నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకొవాలని ఈఓఆర్డి కే ధర్మ రావు సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వి ఈశ్వరరావు పనులను పర్యవేక్షించారు. డెంగ్యూకు నివారణే ఉత్తమ రక్షణ అని, ప్రజల భాగస్వామ్యంతో డెంగ్యూ వ్యాధిని నివారిద్దామనే స్లోగన్ తో ర్యాలీ నిర్వహించి పారిశుధ్యం పనులు అవసరమైన ప్రాంతాలను గుర్తించి నీరు నిల్వ లేకుండా పారిశుధ్య కార్మికులతో పనులు చేపట్టారు. ముఖ్యంగా డెంగ్యూ వ్యాధి దోమలు సంచారంతో వ్యాప్తి చెందునని, దోమల నివారణకు చేయవలసిన శుభ్రతలను ప్రజలకు వివరించారు. అలాగే ప్రధాన రహదారికి ఇరువైపులా కాలువలను శుభ్రపరిచి పేరుకు పోయిన చెత్త, చేదారాలను, మురుగును బయటకి తరలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాట్టా పెంటయ్యనాయుడు, తుమ్మపాల పీహెచ్సీ సిబ్బంది, రెండవ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# దేవునిగుమ్మం శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు





**అనకాపల్లి, జూలై 22, మేజర్‌న్యూస్:** దేవాదాయ ధర్మాదాయ శాఖ దేవునిగుమ్మం శ్రీ అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పవిత్ర ఉత్సవాలు భాగంగా సోమవారం ఆరవ రోజు ఆలయ ప్రధాన అర్చకులు పులఖండం విజయబాబు, పులఖండం గిరిబాబు ఆధ్వర్యంలో ఆలయ మండపంలో వేద పండితులు స్వామివారికి ఉదయం సుప్రభాత సేవ, స్వామివార్ల ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకాలు, హెూమంలు, స్వామివారి బేడసేవ తదితరవి ఘనంగా నిర్వహించారు. ఆలయ మండపంలో (1001) లోకోత్తర సహస్ర కలశాలతో

108 అష్టోత్తర కలశములతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నమాచార్య వాగ్గేయ వరదాయిని, శ్రీ గౌరీ అన్నమాచార్య సంకీర్తనలు వారిచే అన్నమయ్య సంకీర్తనలు, శాస్త్రీయ నృత్యాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి రాజా సులోచన, ఆలయ పర్యవేక్షకు సకల గోవిందరావు, పులఖండం ప్రసాద్ బాబు, పులఖండం రాజేష్ బాబు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# డిసిసిబిలో అడ్డగోలు ప్రమోషన్లపై దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలి

## కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన జానకిరాంపురం పిఎ సి ఎస్ సీఈవో బొలెం రామకృష్ణ

**విశాఖపట్నం, జూలై 22, మేజర్‌న్యూస్:** డి.సి.సి.బి.ల లో సిబ్బంది ప్రమోషన్లు రోష్టర్ పద్ధతి అమలు లో ఉండగా, నిబంధనలు పాటించకుండా , ముడుపులు తీసుకొని జూనియర్లకు ప్రమోషన్ ఇచ్చారని వాటిపై దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని జానకిరాంపురం పిఏసిఎస్ సీఈవో రామకృష్ణ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్కు ఇచ్చిన ఫిర్యాదులో 2016వ సంవత్సరములో సిబ్బందికి ప్రమోషన్లు జారి చేసియున్నారు. తదుపరి జనరల్ మేనేజర్ డి.వి.ఎస్.వర్మ బ్యాంకు సి.ఈ.ఓ గా ప్రమోషన్ పొందియున్నారు. సెంట్రల్ బ్యాంకులో సుమారు 200 మందికి పైగా ఉద్యోగస్తులు ఉండగా, కేవలం సి.ఈ.ఓ. డి.వి.ఎస్. వర్మ గారికి అనుకూలంగా ఉన్నవారికి ప్రమోషన్లు ఇచ్చి, సీనియర్లను ప్రక్కన బెట్టి తన ఇష్టా రాజ్యంగా ముడుపులు తీసుకుని ప్రమోషన్లు రూల్స్ కు వ్యతిరేకంగా ప్రమోషన్ ఇచ్చారని కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. మరల 2021వ సంవత్సరములో అక్రమముగా ప్రమోషన్లు పొందిన వారికే మరలా ప్రమోషన్లు ఇచ్చిన సి.ఈ.ఓ డి.వి.ఎస్.వర్మ పాలిట వరముగా మారింది. డి.వి.ఎస్.వర్మ తరువాత 2010వ సంవత్సరములో స్టాఫ్ అసిస్టెంటు గా జాయిన్ అయిన వారు మేనేజరు గా ప్రమోషన్ పొంది, తదుపరి చీఫ్ మేనేజ గా ప్రమోషన్ పొంది, ఇప్పుడు అసిస్టెంటు జనరల్ మేనేజర్ గా కూడా ప్రమోషన్ పొంది యున్నారు. ఆ స్థానంలో నర్సీపట్నం బ్రాంచ్ బ్యాంకు మేనేజర్ ఎల్.కె. ఎన్. నాయుడు 2010వ సంవత్సరములో జాయిన్ అయ్యి మూడు ప్రమోషన్లు పొందియున్నారు. 2000 వ సంవత్సరము నుండి పనిచేస్తున్నవారిక ఏటువంటి ప్రమోషన్లు ఇవ్వలేదు. చెట్టుపల్లి పి.ఏ.సి.ఎస్ లో జరిగిన అక్రమానులలో నర్సీపట్నం బ్రాంచి నందు, సూపర్వైజర్ పి.వి. సత్యనారాయణ, మరియు మేనేజర్ ఎల్.కె. ఎన్. నాయుడు ఇద్దరి పై ఎంక్వయిరీ నడుస్తుండగా వారిపై ఏటువంటి చర్యలు తీసుకోక పోగా, వారిని అదే బ్రాంచి నందు కొనసాగిస్తున్నారు . అంతే కాకుండా సూపర్వైజర్ పి.వి. సత్యనారాయణ కు మేనేజర్ ప్రమోషన్ ఇచ్చి సూపర్వైజర్ కమ్ మేనేజరు గానూ, ఎల్.కె.ఎమ్. నాయుడు గారిని మేనేజరు కమ్ చీఫ్ మేనేజరుగానూ రాష్ట్రం అదే విధముగా సి.ఈ.ఓ డి.వి.ఎస్.వర్మ గారి ఆధ్వర్యంలో మూడు జిల్లాలలో ఉన్నటువంటి సొసైటీలకు ఫర్నీచర్ మరియు స్టేషనరీ కొనుగోలు విషయంలో లో అవినీతి జరిగినది అని అక్రమ ప్రమోషన్లపై విచారణ జరిపించి, దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, సినియర్లకు న్యాయం జరిపించవలసినదిగా కోరుతూ జానకిరాంపురం పిఎస్ఎస్ సీఈవో రామకృష్ణ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై నర్సీపట్నం డిసిసిబి బ్రాంచ్ మేనేజర్ నాయుడు ను వివరణ కోరగా జానకిరాంపురం సీఈఓ రామకృష్ణ ఉద్దేశపూర్వకంగా అధికారులకు కంప్లైంట్ చేస్తున్నాడని సుమారు రెండు కోట్ల రూపాయల వరకు సొసైటీలో నిధులు దుర్వినియోగం చేశాడని చైర్ పర్సన్ అధికారులు అనుమతి లేకుండా అడ్వాన్సుల రూపంలో లక్షలాది రూపాయలు సొసైటీ నుంచి నిధులు డ్రా చేశారని ఆయన తెలిపారు.

నిధులు దుర్వినియోగం అయ్యాయనే విషయం తెలుసుకొని అధికారులకు కంప్లైంట్ చేయగా ప్రాథమిక విచారణ చేసి 51 ఎంక్వయిరీ వేశారని నిజాలు త్వరలోనే తెలుస్తాయని ఆయన తెలిపారు.

# 459 వ రోజుకు అన్న క్యాంటీన్



**శ్రీకాకుళం, జూలై 22, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం అన్నా క్యాంటీన్ మూతపడడంతో ప్రత్యామ్నాయంగా గొండు శంకర్ ఆధ్వర్యంలో ప్రారంభించిన అన్నా క్యాంటీన్ ఉచిత భోజన కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతూ పేదలకు అండగా నిలుస్తోంది. నగరంలోని పేదలు, ఆనాథలు, అభాగ్యులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చే అన్నార్తులకు సైతం ఆకలి తీరుస్తూ అందరి మన్ననలు అందుకుంటోంది. మండు వేసవిని, వర్షాకాలాన్ని లెక్క చేయక నేటికీ 459 రోజులుగా పేదోడి కడుపు ఒక్కపూటైనా నిండాలన్న గొండు శంకర్ ఆశయానికి అనుగుణంగా అన్నా క్యాంటీన్ సిబ్బంది కృషి చేస్తున్నారు. నాణ్యతలో లోటు రానివ్వకుండా, రుచికరమైన భోజనాన్ని వండి వడ్డిస్తున్నారు. అడిగిన వారికి లేదనకుండా తిన్నవారు సంతృప్తి చెందడమే తమ ఆనందంగా భావిస్తూ అన్నా క్యాంటీన్ కొనసాగుతోంది.

# ముమ్మరంగా పారిశుధ్య పనులు



**మక్కువ, జూలై 22, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు గ్రామాల్లో ముమ్మరంగా పారిశుధ్య పనులను నిరంతరంగా చేపడుతున్నట్లు పంచాయతీ విస్తరణాధికారి లగుడు అప్పల శివరామం తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు యంపిడివో పి దేవ్కుమార్ ఆధ్వర్యంలో పారిశుధ్య పక్షోత్సవాలులో భాగంగా (15/7/24 నుండి 2/8/24 వరకు) మక్కువ బజారులోగల కాలువల్లో పూడికలను తొలగించారు. వర్షాలు ముమ్మరంగా పడుతున్న నేపథ్యంలో మురుగు నీరు మార్కెట్లో రహదారులు (మురుగు కూపంలో మార్కెట్ దారి) బురదమయం కావడంతో ఇటీవల ఓ దినపత్రికలో వచ్చిన సందర్భంగా సిబ్బందితో మురుగు తీయించారు. ఇదిలా ఉండగా ప్రజల్లో పారిశుధ్యంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం గ్రామ సభలు నిర్వహించి పారిశుధ్యం మెరుగు కోసం తీసుకోవాల్సిన చర్యలు, రానున్న వర్షాలాకాన్ని ఏ విధంగా ఎదుర్కోవాలి అన్న దానిపై ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సురేష్, ఏయన్ఎంలు, ఆశా వర్కర్లు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# షిరిడి గిరిపై ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



**పాతపట్నం, జూలై 22, మేజర్‌న్యూస్:** పాతపట్నం షిరిడిగిరిపై గురుపౌర్ణమి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.షిరిడి సాయిబాబాకు భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ నిర్వాహకులు ఉదయాన్నే స్వామివారికి ప్రత్యేకంగా అభిషేకాలు,అర్చనలు తోపాటు విశేష పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం వేలాది మంది భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.సాయిబాబా భక్తులు దర్శనం కోసం సాయంత్రం సాయిబాబా వారికి పాతపట్నం పురవీధుల్లో ఊరేగించారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**గాజువాక, జూలై 22, మేజర్‌న్యూస్:** వడ్లపూడి సీతారామలింగేశ్వర ఆలయం లో వెలిసిన శిరిడి సాయిబాబా ఆలయం వద్ద గురు పౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 6:30 నుంచి 7:30 వరకు భక్తులకు నేరుగా స్వామి వారికి పాలాబి షేకం చేశారు అనంతరం గోత్రనామా లతో భక్తులకు ఆలయ అర్చకులు పూజలు చేశారు. అనంతరం భక్తులచే ఉత్సవ విగ్రహంపై పాలభిషేకం చేయించారు. గురు పౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో ఉదయం 11 గంటలకు కోలాటం, భజన కార్యక్రమంలు జరిగాయి. భారీ వర్షం కారణంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యంకు గురికాకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టి ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేర్ హాస్పిటల్‌లో అత్యాధునిక రోబోటిక్ కీళ్ల మార్పిడి



**ఆరిలోవ, జూలై 22, మేజర్‌న్యూస్:** నగరంలో ఇంతవరకు సాధారణ రోబోటిక్ కీళ్ల మార్పిడి శాస్త్ర చికిత్స అందుబాటులో వుండగా, ఆరిలోవ కేర్ ఆస్పత్రి మొదటిసారిగా అధిక ప్రయోజనాలు వున్న అత్యాధునిక రోబో తో మోకాలు చికిత్సలు విజయవంతంగా నిర్వహించంది.ఈ సందర్భంగా ఆరిలోవ కేర్ ఆస్పత్రిలో ఆర్థోపెడిక్ వైద్యులు సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించి ఈ అత్యాధునిక రోబోటిక్ శస్త్ర చికిత్స వలన ప్రయోజనాలను వివరించారు. అతిసమర్థవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సర్జరీ వలన మార్పిడి చేసిన మోకాలి జీవితకాలం 15 నుండి 30 ఏళ్ల వరకు ఉంటుందని, సర్జరీ జరిగిన రెండు మూడు రోజుల్లోనే రోగికి పూర్తి ఉపశమనం పొంది దిన వారి కార్యక్రమాలను నిర్వహించుకోవచ్చు అన్నారు. సాధన సర్జరీ కంటే ఈ అత్యాధునిక రోబోటి సర్జరీ ధర 50వేల రూపాయలు మాత్రమే ఆదముగా ఉంటుందని వివరించారు. ఈ సమావేశంలో కేర్ సి ఓ ఓ ఎం చౌదరి, ఆర్థోపెడిక్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ జి శ్రీనివాస్, కె.ఎస్ . ప్రవీణ్ కుమార్, డాక్టర్ రాజనాయుడు, డాక్టర్. రాజేష్ కుమార్ రెడ్డి, డాక్టర్ సంతోష రామ్ పాల్గొని వివరాలను వెల్లడించారు.

# పరవాడలో ఎంజిఎన్ఆర్ఇఎస్ గ్రామసభ



**పరవాడ, జూలై 22, మేజర్‌న్యూస్:** స్థానిక గ్రామ సచివాలయం లో పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు అధ్యక్షతన ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సామాజిక తనిఖీ సమన్వయ గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు మరియు తదితర విషయాలు పైన చర్చించారు. గ్రామంలో జరిగిన పనుల్లో భాగంగా వేతనాలు తదితర అంశాలపై సోషల్ ఆడిట్ చేసి నివేదికలు వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీఈసీసభ్యులు పైల శ్రీనివాసరావు , వార్డు మెంబెర్ లు పైల హరీష్, వర్రీ పైడం నాయుడు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, పైల రామ చంద్రరావు, సుపెరిండెంట్ రాంబాబు, పంచాయతీ కార్యదర్శి అచ్చుత రావు, టెక్నికేల్ అసిస్టెంట్ నాయుడు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి తవ్వకాలపై గనుల శాఖ సీరియస్

**అనకాపల్లి, జూలై 22, మేజర్‌న్యూస్:** అనకాపల్లి నియోజకవర్గం కశింకోట మండల పరిధిలోని నరసింగపల్లి శివారు ప్రాంతంలో శనివారం అక్రమ మట్టి తవ్వకాలపై అనకాపల్లి గనుల శాఖ అర్ ఐ స్వాతి చర్యలు తీసుకున్నామని తెలిపారు. మట్టి తవ్విన ప్రాంతంలో తవ్విన కొలతలు, పరిమాణం లెక్కించి రూ. 90 వేలు జరిమానా విధించామని అన్నారు. అలాగే యలమంచిలి శేషు కొండ దగ్గర ట్రాక్టర్లులో రాయినీ తరలించడంతో 7 వేలు జరిమానా సోమవారం విధించామని తెలిపారు.

## ప్రసవ వేదనతో ఇబ్బంది పడుతున్న గోమాతకు

# వైద్యం అందించిన పశువైద్య సిబ్బంది



**పాతపట్నం, జూలై 22, మేజర్‌న్యూస్:** పాతపట్నం మండల కేంద్రంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద సోమవారం గుర్తు తెలియని ఒక గోవు ప్రసవ వేదనతో బాధపడుతుండగా, కొంతమంది స్థానికులు పాతపట్నం ప్రాంతీయ పశు వైద్యశాలకు సమాచారం అందించారు. సకాలంలో స్పందించిన పశు వైద్య సిబ్బంది. గోవు వద్దకు చేరుకొని సుమారు రెండు గంటల పాటు ప్రసవ వేదన పడుతున్నటువంటి గోవుకు చికిత్స అందించి దూడను సురక్షితంగా బయటకు తీశారు. ప్రస్తుతం ఈ గోవు ఎవరిది అనేది తెలియరాలేదు. ప్రస్తుతం గోవు తన దూడతో అక్కడే ఉంది. ఈ గోవు ఎవరిదో సమాచారం తెలియచేయాలని పశు వైద్య సిబ్బంది కోరారు. గోవుకు చికిత్స అందించిన పశు వైద్యాధికారి పారసెల్లి అనిల్, కోట మోనిక, కుమారి, పంట గొలుసు విజయ్, నారాయణ, రామ్మోహన్ ఉన్నారు.

# పాచిపెంట పిహెచ్ సి వైద్యాధికారిపై ఆర్డిఓ దర్యాప్తు



**పాచిపెంట, జూలై 22, మేజర్‌న్యూస్:** పాచిపెంట పిహెచ్ సి వైద్యాధికారి గంట వెంకటరమణ పై సోమవారం పార్వతిపురం మన్యం జిల్లా ఆర్డీవో కే హేమలత దర్యాప్తు నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆశ వర్కర్లు, సిహెచ్ డబ్ల్యు వర్కర్లను నియమకం చేపట్టినందుకు దర్యాప్తు నిర్వహించారు. పాచిపెంట పంచాయతీ సర్పంచ్ పాచిపెంట సంతోషి వైద్యాధికారి జి వెంకటరమణ పై పలు ఆరోపణలు చేస్తూ గత రెండు వారాల వ్రతం పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అలాగే ఈ నెల 19వ తేదీన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఇదే అంశంపై లేవదీస్తూ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి తెలియజేయడం జరిగింది. గుమ్మడి సంధ్యారాణి ఈ విషయంపై సానుకూలంగా స్పందిస్తూ విచారణకు ఆదేశించడం జరిగింది. ఈ మేరకు ఆర్డిఓ కే హేమలత స్థానిక మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద వైద్యాధికారిని మరియు కొంతమంది ఆశ వర్కర్లు, సి హెచ్డబ్ల్యులను విచారించడం జరిగింది. విచారణకు సంబంధించిన పూర్తిస్థాయి నివేదికను జిల్లా కలెక్టర్ సమర్పిస్తామని ఆర్డిఓ కే హేమలత విలేకరులకు తెలియజేశారు.

## మృతుని కుటుంబానికి రూ.5 లక్షల భీమా చెక్కును
# అందించిన గెడ్డం బుజ్జి



**పాయకరావుపేట, జూలై 22, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట మండలం పి.ఎల్ పురం గ్రామానికి చెందిన జనసేన పార్టీ కార్యకర్త కంచి గణపతి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల బీమా చెక్కును జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి అందించారు. ఈ సందర్భంగా గెడ్డం బుజ్జి మాట్లాడుతూ కంచి గణపతి పార్టీలో చురుకైన పాత్ర పోషించారని తెలిపారు. పార్టీలో సభ్యత్వం ఉన్న కార్యకర్తలకు బీమా సౌకర్యం ఉంటుందని తెలిపారు. ఈ నెల 28వ తేదీ వరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందని ఎక్కువ సభ్యత్వాలు నమోదు అయ్యే విధంగా నాయకులు, కార్యకర్తలు చొరవ తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి పల్లి దుర్గారావు, కర్రి బాబురావు,మేడిశెట్టి కృష్ణ,శ్రీ రంగం రామకృష్ణ,శ్రీరంగం అభి,పిల్లి వీరబాబు,పిల్లి వెంకటరమణ,సిద్ధ బాబి,పడాల బుల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు పౌష్టికాహార కిట్లు పంపిణీ

**తగరపువలస, జూలై 22, మేజర్‌న్యూస్:** స్థానిక శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాలతో 2వ వార్డు కార్పొరేటర్,కౌన్సిల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాడు చిన్నికుమారి లక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం సంతపేట ఎన్టీఆర్ పార్కు అంగన్వాడీ కేంద్రం లో గర్భిణీ మహిళలకు పౌష్టికాహార కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. అంగన్వాడీ టీచర్ ఎస్.అప్పలకొండ కార్పొరేటర్ మేడం ని సాదరంగా ఆహ్వానించి వారి చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం చేశారు. అనంతరం డెక్కతిపాలెం, రాయపాలెం, మామిడిపాలెం, నమ్మివానిపేట, వలందపేట, రాజలింగంపేట అంగన్వాడీ కేంద్రాల్లో మిషన్ శక్తి కార్యక్రమం లో భాగంగా గర్భిణీ మహిళలకు పౌష్టిక ఆహార కిట్లను అందజేయడమే కాకుండా గర్భిణీ ఆహ్వానం కార్యక్రమం చేసారు. గర్భిణీ మహిళలు సంతోషంతో మేడంకి ధన్యవాదములు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పిట్టా వెంకట్రావు, బడిగింటి మహేష్ జగన్నాధ గణేష్ రెడ్డి, బర్ల సూర్యనారాయణ, బర్ల రాయల్, కోల అప్పారావు,కోంద్రు కృష్ణ,ఊళ్ళ దుర్గారావు,కోనాడ నారాయణరావు, చేట్ల గురుమూర్తిరెడ్డి, రిక్క సత్యవతి, చెన్నా పార్వతి, చిల్ల అప్పలరెడ్డి, గులిమి సుజాత, చిల్ల సూరి రెడ్డి, పూతి రవి, చిల్ల




మణిరెడ్డి, చిన్న సత్యం, చంద్రా రెడ్డి, సరగడ గోపిరెడ్డి, అలబాని కన్నా, పూడికల సంతోష్, షేక్ ఇస్మాయిల్, రిక్క లక్ష్మణ్, బోయి సాయి, బోయి శంకర్, ముగడ సురేష్, డెక్కతి అప్పలరెడ్డి , జి అప్పలనాయుడు, సూరిబాబు, సత్తిబాబు, ఆశా జ్యోతి, అక్రమాని దుర్గ, బసవ రాజేశ్వరి, సరగడ రోహిణి, ఎచ్చెర్ల చిట్టిబాబు మరియు అంగన్వాడీ టీచర్లు సత్యకళ, లక్ష్మి, ఆదిలక్ష్మి, సత్యవతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# గొట్టివలసలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ
## -పంచాయితీ కార్యదర్శి భాస్కరరావు ఆధ్వర్యంలో కార్యక్రమం -పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన



**గరుగుబిల్లి, జులై 22, మేజర్‌న్యూస్:** పారిశుద్ధ్య వారోత్సవాలలో భాగముగా మండల పరిధిలోని గొట్టివలస గ్రామంలో సోమవారం పరిసరాల పరిశుభ్రత పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు గ్రామపంచాయతీ సర్పంచ్ బోను చంద్రినాయుడు, గ్రామపంచా యతీ కార్యదర్శి తిరుపతి భాస్కర రావు ఆధ్వర్యంలో గ్రామంలోని ఆయా వీధుల్లో పర్యటించి పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించడం తోపాటు పారిశుధ్య వారోత్సవాల కు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి భాస్కరరావు మాట్లాడుతూ పారి శుద్ధ్య వారోత్సవాలలో భాగంగా గ్రామంలోని మంచినీటి బోరు బావులుతో పాటు మంచినీటి బావులువద్ద మురుగునీరు నిలువ ఉండకుండా ఉండేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పారిశుధ్య వారోత్సవాలు విజయ వంతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. ఈకార్యక్ర మంలో గ్రామ సచివాలయ సిబ్బంది రెడ్డి కుంతి, బుక్కూరు సాయికుమార్ ఉపాధిహామీ పథకం క్షేత్ర సహాయకులు నల్ల సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# తాటితూర్‌లో ఉచిత మెడికల్ క్యాంప్



**భీమునిపట్నం, జూలై 22, మేజర్‌న్యూస్:** భీమునిపట్నం మండలం, తాటితూర్ లో మెడికవర్, విశాఖపట్నం హాస్పిటల్ వారు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపును గ్రామ సర్పంచ్ సిరిగిడి సంతోషి ఈశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో గుండె, ఊపిరితిత్తులు వైద్యులు డా. వెంకటేష్, డా. కళ్యాణి సుమారు 200 మంది రోగులను పరీక్షించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పతివాడ రాంబాబు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# 28 నుంచి 3 వరకు అమరవీరుల సంస్మరణ దినాలు విజయవంతం చెయ్యండి
## ఏ ఓ బి కార్యదర్శి గణేష్ పిలుపు

**జి.మాడుగుల, జూలై 22, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ఒడిశా సరిహద్దు ప్రాంతంలో ఈనెల 28 నుండి ఆగస్టు 3 వరకు గ్రామ గ్రామాన అమరవీరుల సంస్మరణ దినాలను విజయవంతంగా నిర్వహించాలని ఆంధ్ర ఒడిస్సా బార్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం స్థానిక విలేకరులకు పత్రిక ప్రకటన అందింది. భారత విప్లవోద్యమ నాయకులు కామ్రేడ్ చారుమజుందార్ అమరత్వ దినమైన జులై 28న మనం వేలాది మంది అమరులను స్మరించుకుంటాం. ఈ సారి జులై 28 అమరుల సంస్మరణ వారాన్ని బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా, అత్యంత పాశవికంగా కొనసాగిస్తున్న ప్రజలపై యుద్ధం 'ఆపరేషన్ కగార్' దాడుల మధ్య జరుపుకుంటున్నాం. భారత విప్లవ మహానాయకులు, ఉపాధ్యాయులు కామ్రేడ్ చారుమజుందార్, కామ్రేడ్ కన్హయ్చటర్జీ రూపొందించిన దీర్ఘకాలిక ప్రజాయుద్ధ మార్గంలో సాగుతూ దేశవ్యాపితంగా గత సంవత్సర కాలంలో 200 మందికి పైగా మన పార్టీ, పీఎల్ జీఏ, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, యోధులు, విప్లవ ప్రజలు శత్రువుతో వీరోచితంగా పోరాడుతూ అమరులయ్యారని పేర్కొన్నారు. ఈ అమరుల త్యాగాలను ఏఓబీ జోన్ వ్యాప్తంగా స్మరించుకోవాల్సిం దిగా, జులై 28 నుండి ఆగస్టు 3 వరకు సంస్మరణ వారాన్ని పాటించాల్సిందిగా అమరుల మహోన్నత త్యాగాలను సమున్నతంగా ఎత్తిపట్టాల్సిందిగా ఏఓబీ ఎస్ జెడ్ సి ప్రజలకు పిలుపునిస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా అమరులకు తలవంచి వినమ్రంగా నివాళ్ళు అర్పిస్తూ, వారి ఆశయ సాధన కోసం తుది శ్వాస వరకు పోరాడుతామని ఏఓబీ ఎస్. జెడ్ సి.శపథం చేస్తున్నదని ప్రకటించారు. భారతదేశంలో సామ్రాజ్యవాదులు, దళారీ నిరంకుశ బూర్జువా, భూస్వామ్య వర్గాలు భారత పీడిత ప్రజల సంపదనూ, సహజ వనరులను దోచుకోవడం కోసం ప్రత్యేకించి అమెరికా సామ్రాజ్యవాదుల మార్గదర్శకత్వంలో కేంద్రంలోని బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు మోదీ ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు సముక్తంగా 2022 అక్టోబర్లో 'సూరజ్కుండ్' వ్యూహాత్మక దాడి పథకాన్ని రూపొందించి అమలు చేసాయి. ఇందులో 'కలందారీ నక్సలైట్ల'ను కూడా వదలబోమని అంటూ విప్లవోద్యమ గ్రామీణ ప్రాంతాలలో, పట్టణాలలో ఎడతెరిపి లేకుండా దాడులను కొనసాగించారని, ఆరోపించారు.గత అసెంబ్లీ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్లో టీడీపీ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి, ఒడిశాలో బీజేపీ అధికారంలోకి వచ్చాయి. ఇవి రెండూ కూడా డబుల్ ఇంజన్ ప్రభుత్వాలే అని తెలిపారు.ఈ ప్రభుత్వాలు ఆంధ్ర-ఒడిశా రాష్ట్రాలలో 'వికసిత్ భారత్' పేరుతో కార్పొరేట్ హిందుత్వ విధానాలను దూకుడుగా అమలు చేయక మానవు. దానికి ఆటంకంగా ఉండే మన పార్టీ, విప్లవోద్యమాన్ని, పీడిత వర్గాలనూ, సామాజిక సెక్షన్లనూ, ప్రజాస్వామిక, లౌకికవాద, ప్రగతిశీల శక్తులనూ, ఉద్యమాలను అత్యంత కరంగా అణచివేయడానికి ప్రయత్నిస్తారు. ఇప్పటికే మన పార్టీపై, విప్లవోద్యమంపై నిరంతరం దుష్ప్రచార దాడి చేస్తూ ప్రజలను, విప్లవాభిమానులను గందరగోళ పరిచి వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా మానసిక యుద్ధాన్ని కొనసాగిస్తున్నారు. ప్రజలనూ, సంఘ నాయకులను బెదిరించి బలవంతంగా సరెండర్లు చేయించుకుంటున్నారు. లొంగనివారిని అరెస్టు చేసి, జైళ్ళలో నిర్బంధిస్తున్నారు. ప్రభుత్వాలు ప్రజాయుద బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజానికీ, 'ఆపరేషన్ కగార్'కు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు చేస్తూ ప్రజాయుద్ధంలో క్రియాశీలంగా భాగస్వాములు కావాలినీ ఆయన పిలుపు నిచ్చారు. అదే అమరవీరులకు మనం అందించే నిజమైన నివాళని గణేష్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

# సూర్యనారాయణశర్మకు ఘన సన్మానం
## -శాలువ కప్పి సన్మానించిన సర్పంచ్ మహేష్
## -సర్పంచ్ మహేష్ ను సన్మానించిన భజన బృందం సభ్యులు



**గరుగుబిల్లి, జూలై 22, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీఉమా రామలింగేశ్వర స్వామి భజన బృందం గురువు బ్రహ్మశ్రీ బంకు పల్లి సూర్యనారాయణ శర్మను గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్ ) ఆధ్వ ర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సూర్యనారాయణ శర్మకు సర్పంచ్ మహేష్ తో పాటు భజన బృందం సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా గ్రామపంచాయతీ సర్పంచ్ మహేష్ తో పాటు భజన బృందం సభ్యులు అయిన డోలక్ వాయిద్యకారులు తాళా బత్తుల శంకర రావు, హార్మోనిస్ట్ మర్రాపు బలరాంనాయుడులను ఘనంగా సన్మానించారు. ఈకార్య క్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ మరియు భజన బృందం సభ్యులు, చింతాడ తవిటాచారి, కుసిరెడ్డి రమేష్, మర్రాపు శంకర రావు, బోను జగన్నాథనాయుడు, ఎం శంకర రావు, గుల్ల సింహాచలం, గుల్ల విద్యాసాగర్ , పళ్లెం భార్గవ్, చింతాడ రుద్రకోటేశ్వరరావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వెలగని వీధి దీపాలు
## చికటిపడితే ఆ ప్రాంతం అంధకారమే

**మర్రిపాలెం, జూలై 22, మేజర్‌న్యూస్:** జీ.వీ.ఎంసీ 53 వ వార్డు పరిధి డాక్టర్ జాకీర్ హుస్సేన్ నగర్ మస్జిద్ వద్ద గల 21 ఎ/3 గల కరెంటు స్థంభం మరియు బరియల్ గ్రౌండ్ లో ఉన్నటువంటి కరెంటు స్థంభలకు అమర్చిన లైట్లు గత నెల రోజుల నుంచి వెలగక ఆ గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. చీకటి పడితే చాలు ఆ ప్రాంతం అంత అందకరంగా మారుతుంది. కరెంటు స్థంభం మస్జిద్కు అనుకొని ఉండటంతో వీధి లైట్లు వేలగక, పైగా వర్షాలు కురవడంతో తేళ్ళు వంటి విష సర్పాలు రోడ్డు మీదకు రావడంతో నమాజ్ ఆచరించ దానికి వస్తున్నా వారు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు స్పందించి మస్జిద్ వద్ద మరియు బరియల్ గ్రౌండ్ లో ఎక్కువ కాంతి కలినటువంటి లైట్లు అమర్చి, సమస్యను పరిష్కరించాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఆరోగ్యకేంద్రాల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలి



**గరుగుబిల్లి, జులై 22, మేజర్‌న్యూస్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వైద్య సహాయము నిమిత్తం వచ్చే వారికి మెరుగైన వైద్యసేవలు అందించా లని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గరుగుబిల్లి, రావివలస ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రా ల అభివృద్ధి కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు.

## -ఎంపీపీ ఉరిటి రామారావు వెల్లడి -మందులు కొరత లేకుండా చూడాలి ఎంపీపీ రామారావు

ఈసందర్భంగా ఆసుపత్రిలో మందుల నిల్వలకు సంబంధించిన వివరాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ కె కార్తీక్, డాక్టర్ ఎస్ సంతోష్ కుమార్ లను, అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీపీ రామారావు మాట్లాడుతూ ప్రస్తుత సీజన్ లో గ్రామాల్లో వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున వైద్యాధి కారులుతోపాటు గ్రామ స్థాయి వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కోరారు. అదేవిధంగా కుక్కకాటు, పాముకాటు, వ్యాక్సిన్ లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిద్ధంగా ఉంచాలన్నారు. ఈసమావేశంలో వైద్యాధికారులు డాక్టర్ కె కార్తీక్ , డాక్టర్ ఎస్ సంతోష్ కుమార్, గరుగుబిల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి, గులిపల్లి శ్రీనువాసునాయుడు, బాణాల సురేష్, వైద్య సిబ్బంది బి సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రోజురోజుకి పెరుగుతున్న రైవాడ నీటిమట్టం



**దేవరాపల్లి, జులై 22, మేజర్‌న్యూస్:** మండలంలోని రైవాడ జలాశయం నీటిమట్టం రోజు రోజుకి పెరుగుతుంది. జలాశయం అత్యధిక నీటిమట్టం 114.00 మీటర్లు కాగా ప్రస్తుతం 107.50 మీటర్ల వద్ద నమోదయింది. ప్రస్తుతం జలాశయంలోకి 500 పైగా క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా సోమవారం 6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది.

## సూది వలసలో కోలాటాలతో
# శిరిడి సాయిబాబా నగర సంకీర్తన



**కే కోటపాడు, జూలై 22, మేజర్‌న్యూస్:** మండలంలోని సూది వలస గ్రామంలో గురు పౌర్ణమి పురస్కరించుకొని ఆదివారం రాత్రి కన్నుల పండుగగా కోలాటాలతో శిరిడి సాయిబాబా నగర సంకీర్తన జరిపారు. శిరిడి సాయిబాబా భక్తులు యాళ్ల సాయి ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ రామ మందిరంలో ఉన్న శిరిడీ సాయిబాబాను దర్శించుకున్నారు. పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామంలోని కోలాటాలు, భజనలతో నగర సంకీర్తన జరిపారు. రాత్రికి గ్రామంలోని భక్తులందరూ అన్న ప్రసాదాలు స్వీకరించి శిరిడి సాయిబాబాను తరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాళ్ల నాయుడు, జెసిబి నాయుడు, యాళ్ల సాయి, కోలాటం గురువు యాళ్ల రమణమ్మ, గ్రామ పెద్దలు, యువకులు, సాయి బాబా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త సంపద కేంద్రాల ద్వారా ఎరువును ఉత్పత్తి చేయాలి

**దేవరాపల్లి, జులై 22, మేజర్‌న్యూస్:** చెత్త సంపద కేంద్రాల ద్వారా ఎరువును ఉత్పత్తి చేసి రైతులకు అందేలా చూడాలని జిల్లా పంచాయతీ కోఆర్డినేటర్ వి. నాగలక్ష్మి అన్నారు. మండలంలోని ఎం. అలమండ నాగయ్యపేట పెదనందిపల్లి,చిననందిపల్లి , దేవరాపల్లి గ్రామాలలోని చెత్త సంపద తయారీ కేంద్రాలను సోమవారం ఆమె పరిశీలించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, పర్యావరణం శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న చెత్త సంపద తయారీ కేంద్రాల నిర్వహణ పట్ల, పర్యావరణం, పారిశుధ్య నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి, చెత్త సంపద తయారీ కేంద్రాలలో చెత్త ద్వారా ఎరువును అధికంగా ఉత్పత్తి చేసి రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. గ్రామాలలో పారిశుధ్యం మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ కార్యదర్శులకు ఆమె సూచించారు. చెత్త సంపద కేంద్రాలలో పనిచేస్తున్న క్లాప్ మిత్రలకు యూనిఫాం, బ్లౌజ్ లను అందజేయాలన్నారు.



చెత్త తయారీ కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని నాగలక్ష్మి క్లాప్ మిత్రలకు పలు సూచనలు చేశారు. ఆమె వెంట ఈవో పి ఆర్ డి సంతోష్ నళిని, మండల కోఆర్డినేటర్ త్రినాధ్, సచివాలయ సిబ్బంది నాగరత్నం తదితరులు ఉన్నారు.

# నీట మునిగిన వరి నారుమడులు



**ఎలమంచిలి ప్రతినిధి, జూలై 22, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గంలో రాంబిల్లి, మునగపాక మండలాల్లో భారీ వర్షాలకు వరి నారుమడులు, వరి నాట్లు నీట మునిగాయి. రాంబిల్లి మండలంలో 52 హెక్టార్లలో వరి నారుమడులు మరో 22 ఎకరాల్లో వరి నాట్లు నీట మునిగినట్లు ఏవో సి సుమంత తెలిపారు.. నీట మునిగిన వరి నారుమడులు, వరి నాట్లను సోమవారం కొక్కిరాపల్లి పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎంబీజీఎస్ కుమారి ఆధ్వర్యంలో ఎలమంచిలి ఏ డి ఏ ప్రభాకర్, రాంబిల్లి, ఎలమంచిలి ఏవోలు సుమంత, మోహన్ రావు తదితరులు పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఇక మునగపాక మండలంలో నీట మునిగిన వరి నాట్లు, వరి నారుమడులను ఆర్ ఏ ఆర్ ఎస్ అనకాపల్లి శాస్త్రవేత్త డాక్టర్ రమణ మూర్తి ఆధ్వర్యంలో అధికారుల బృందం పరిశీలించి రైతులకు పలు సూచనలు చేయడం జరిగింది.

# నేటి నుంచి ఆధార్ శిబిరాలు



**దుంబ్రిగుడ, జూలై 22, మేజర్‌న్యూస్:** మండలంలో ఆధార్ శిబిరాలను మంగళవారం నుంచి ఏర్పాటు చేయనున్నామని మండల పరిషత్తు అభివృద్ధి అధికారిని జయ ఉమ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె సోమవారం స్థానిక విలేకరుల తో మాట్లాడుతూ ఆధార్ కార్డులో చిన్నారుల చిరునామతోపాటు సమగ్ర వివరాల నమోదుకు క్షేత్రస్థాయిలో సచివాలయ సిబ్బందితో సర్వేను చేపట్టడం జరిగిందని చెప్పారు. పదేళ్లలోపు చిన్నారులతోపాటు ఆపై ఆధార్ సమగ్రంగా ఆన్లైన్ చేసుకోవడానికి వీలు కల్పించామన్నారు. ఇందులో భాగంగానే అరమ, గేదల బంధ, అరుకు, గుంట గన్నెలలో ఆధార్ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని ఆమె చెప్పారు. ఆయా కేంద్రాలలో ఆధార్ కార్డులో మార్పులు, చేర్పులు చేయించుకోగలరని ఆమె సూచించారు.

# తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఇండక్షన్ మీట్
## నవ సమాజ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర కీలకం




**తగరపువలస, జూలై 22, మేజర్‌న్యూస్:** తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కాలేజీ స్వయంప్రతిపత్తి, హోదాను కలిగినటువంటి సంస్థలో ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరములో ప్రవేశము పొందిన విద్యార్థిని, విద్యార్థులకు ఇండక్షన్ మీట్ కార్యక్రమములో ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ గారు, డైరెక్టర్ డా. చంద్రశేఖర్ గారు విద్యార్థులను ఉద్దేశించి కృషి, పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలను అందుకోగలమని, అలాగే ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. తోటి విద్యార్థులుతో మంచి స్నేహబంధం ఏర్పాటు చేసుకొని ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు పై దృష్టి పెట్టాలిని హితువు పలికారు.

ప్రతి విద్యార్థి టెక్నికల్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రాక్టికల్ నాలెడ్జ్ పై దృష్టి పెట్టాలని, చెడు వ్యసనాలకు దూరంగా, మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకొని ఎంతో మందికి ఆదర్శంగా ఉండాలని అలాగే కష్టపడేతత్వం ఉండాలని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమములో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, బేసిక్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచములో అభివృద్ధికి అనుగుణంగా కంప్యూటర్ రంగంలో అధునాతన కోర్సులు ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ మరియు మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, ఇంటర్నెట్ అఫ్ థింగ్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్, ఎమర్జింగ్ టెక్నాలజీస్ యొక్క ప్రాముఖ్యతను వాటిలో ఉద్యోగ అవకాశములు ఎక్కువుగా ఉన్నాయని వాటిని అందిపుచ్చుకోవాలని విధ్యార్థులకు ఉపదేశించారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ గా జె. ఆర్. జి. పట్నాయక్ పర్యవేక్షణ వహించారు. అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ రెల్లి ఎస్సి గ్రూప్ కులాల సంక్షేమ సంఘం ఎన్నికలు



**విశాఖపట్నం, జూలై 22, మేజర్‌న్యూస్:** జాతీయ రెల్లి ఎస్సి గ్రూప్ కులాల సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా యర్రంశెట్టి శ్రీనివాసరావు ఎన్నిక అయ్యారు ఈ యొక్క కార్యక్రమం గ్రేటర్ విశాఖపట్నం లో అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో విశాఖ ముఖ్య రెల్లి నాయకుల ఆధ్వర్యంలో . సంఘం జాతీయ అధ్యక్షులు భూపతి అప్పారావు సారధ్యంలో జరిగినది. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి కొంతమంది రెల్లి నాయకులు మాట్లాడుతూ ఎర్రంశెట్టి శ్రీనివాసరావు రెల్లి కులంలో గత 17 సంవత్సరాలుగా వివిధ రకాల పదవులు నిర్వహిస్తూ. రెల్లి జాతికోసం రాష్ట్రంలో వివిధ ప్రాంతాలు తిరుగుతూ. రెల్లిలకు చైతన్య పరుస్తూ, వివిధ సమావేశాలు ఏర్పాటు చేసి. సేవా కార్యక్రమాలు నిర్వహించారని కొని ఆదరు జాతీయ ,రాష్ట్ర , అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో 2024 అక్టోబర్ నెలలో రెల్లిలా జాతీయ మహాసభ ఏర్పాటు చేస్తామని తెలియజేసినారు. చట్టసభల్లో ఎస్సీ వర్గీకరణ అంశం మీద మాట్లాడటానికి పలువురు ఎమ్మెల్యేలను. మంత్రులను. ఎంపీలను కలిసి రెల్లి హక్కులు. పర్సంటేజ్ గురించి వినతులు సమర్పించి పోరాటం చేస్తామని తెలియజేసినారు. ఈ యొక్క కార్యక్రమంలో రౌతు అప్పారావు. కస్తూరి వెంకట్రావు. మాడుగుల సత్యనారాయణ. బంగారు కుమార్. చెన్నా శ్రీనివాసరావు. ఆకుల వెంకట్రావు. పీర్రాజు. నీలాపువెంకట్రావు. ఎన్ శంకర్. ధనాల అప్పారావు. డి సుశీల. చొక్కాకుల రాంబాబు. మాడుగుల భాస్కరరావు. రాష్ట్ర ,జిల్లా, రెల్లి నాయకులు పాల్గొన్నారు

# మద్యం మత్తులో ఉప్పుటేరులో పడి కూలి మృతి



**ఎలమంచిలి ప్రతినిధి, జూలై 22, మేజర్‌న్యూస్:** రాంబిల్లి మండలం లాలం కోడూరు పంచాయతీ శివారు పెదయాతపాలెం సమీపంలో గల ఉప్పుటేరులో పడి కాంట్రాక్టు కూలి మృత్యువాత పడ్డారు. పరవాడ డి.ఎస్.పి సత్యనారాయణ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. లాలం కోడూరు సమీపంలో గల సన్ వీర పరిశ్రమలో కాంట్రాక్టు కూలీగా పనిచేస్తున్న డి రామారావు (60) ఆదివారం తన స్వగ్రామం శ్రీకాకుళం జిల్లా లంకం వెళ్లడానికి నడుచుకుంటూ బయలుదేరాడు. అయితే మద్యం సేవించి ఉండడంతో ప్రమాదవశాత్తు ఉప్పుటేరులో పడిపోయాడు. ఈ ప్రమాదంలో రామారావు మృతి చెందినట్లు డిఎస్పీ తెలిపారు. రాంబిల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారని పేర్కొన్నారు.

## ఏసుక్రీస్తు పాఠాలను భోదిస్తే సహించేదిలేదని స్ప్రింగ్ ఫీల్డు పబ్లిక్ స్కూలు
# యాజమాన్యంను హెచ్చిరించిన పిల్లల తల్లిదండ్రులు

**పద్మనాభం, జూలై 22, మేజర్‌న్యూస్:** పద్మనాభం జంక్షన్ సమీపంలో గొలుసుల గెడ్డవద్ద ఉన్న స్ప్రింగ్ ఫీల్డు పబ్లిక్ ప్రైవేటు పాఠశాలలో అభంసుభం తెలియని పిల్లలకు ఏసుక్రీస్తు భోదనలను భోదించడంపై పిల్లల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యంపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్మనాభం, ఇసుకలపాలెం, కృష్ణాపురం తదితర గ్రామాలకు చెందిన పిల్లల తల్లిదండ్రులు సోమవారం పాఠశాలను సందర్శించి యాజమాన్యంను నిలదీసారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు రతనరాజుతో తల్లిదండ్రులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా తమ పాఠశాలలో ఏసుక్రీస్తుకి సంబంధించిన ప్రత్యేక పాఠ్యపుస్తకాలను రెండునుండి 9 వతరగతి పిల్లలకు ఇచ్చి పాఠాలను ఎందుకు భోదిస్తున్నారని వారు మండిపడ్డారు. అలాగే ప్రతి రోజు పాఠశాలలో ఉదయం ఏసుక్రీస్తు ప్రార్ధన కూడా చేయించడంపై వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఏసుక్రీస్తు పాఠ్యపుస్తకంను తొలగించకపోతే సహించేదిలేదని వారు హెచ్చిరించడంపై రతనరాజు స్పందించి ఏసుక్రీస్తు



పాఠ్యపుస్తకాలను వెంటనే తొలగించాలని ఆయన ఉపాధ్యాయులను ఆదేశించారు. అలాగే మతపరమైన పాఠాలను భోదిస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు మండల విద్యాశాఖ కార్యాలయ ప్రతినిధులకు ఫిర్యాదు చేసారు.

## ద్రవ జీవమృతంతో అధిక పంట దిగుబడి



**బాడంగి, జూలై 22, మేజర్‌న్యూస్:** మండలంలోని ముగడ యూనిట్ మల్లంపేట, ముగడ గ్రామంలోని వరి నారు మళ్ళుతో పాటు అన్ని రకాల పంటలు ఎదుగుదల ద్వారా అధిక పంట దిగుబడి ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో క్వాలిటీ ద్రవ జీవామృతం తో సాధించవచ్చునని ఎల్ టు వై సత్యనారాయణ అన్నారు సోమవారం ఆయన ఆధ్వర్యంలో ద్రవ జీవ అమృతం తయారీపై రైతులకు అవగాహన కల్పించారు క్వాలిటీ ద్రవ జీవామృతం తయారు కొరకు కావలసిన పదార్థాలు. తయారు చేసే విధానం ఆయన వివరించారు ఒక డ్రమ్ములో 100 లీటర్ల నీరు. పది లీటర్ల మూత్రం. 10 కేజీల పేడ రెండు కేజీల శెనగపిండి రెండు కేజీల బెల్లం పుట్టమన్ను పిడికెడు తగినంత మూత్రంలో బెల్లం కరిగించాలి అన్ని పదార్థములు 100 లెటర్ నీటిలో వేసి నవ్య దశలో ప్రతిరోజు కలపాలి. ఏడు రోజులకు ద్రవ జీవామృతంతయారవుతుంది. ఎనిమిది రోజులు నుండి 12 రోజుల లోపు వాడుకోవాలి. పంట దశను బట్టి 100 లీటర్ల నీటిలో 15 నుండి 20 రోజుల పంటకు 5 లీటర్ల జీవామృతం.40 నుండి 50 రోజుల పంటకు10లీటర్ల జీవామృతం.60 నుండి 70 రోజుల పంటకు15 లీటర్ల జీవామృతం. పిచికారి చేయాలి అని చెప్పారు హాజర ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు ఇందిర కుమారి రైతులు పాల్గొన్నారు.

## పూసపాటి పాలెంలో తాగునీటి ఇబ్బందులు



**పూసపాటిరేగ, జూలై 22, మేజర్‌న్యూస్:** మండలంలోని పూసపాటి పాలెం పంచాయితీలో తాగునీటి ఇబ్బందులు తప్పడం లేదు. గ్రామంలో ఉన్న రక్షిత మంచినీటి పథకం బోరు ఫ్లోరైడ్ శాతం అధికంగా ఉండడంతో ఆ పథకం కు సంబంధించిన నీటిని పూర్తిగా నిషేధించడంతో చేతు బోరుకు సంబంధించిన నీటిని వినియోగిస్తున్నారు. ఆ బోర్లు కూడా ఇటీవల తాజాగా కురిసిన వర్షాలకు మొత్తం నీటిలో మునగడంతో ఆ నీరు కూడా వినియోగంలోకి లేకుండా పోయింది. గతంలో ఇదే పంచాయతీలో అరబిందో ఫార్మా కు చెందిన యాజమాన్యం శుద్ధ జలాల ప్లాంట్ ను ఏర్పాటు చేసినప్పటికీ కొన్నాళ్లపాటు పనిచేసినప్పటికీ గత ఏడాది నుంచి ప్లాంటు మరమ్మత్తులకు గురి కావడంతో మూలకు చేరింది. దీనితో తాగునీటి సమస్య ప్రజలకు అందని ద్రాక్షలా మారింది. ఇటీవల జరిగిన అధికారిక గ్రామ సభలో సర్పంచు రైతు స్వామి నాయుడు తన సొంత డబ్బులు లక్ష వరకు పెట్టుకునే సిద్ధంగా ఉన్నానని, ఎవరైనా దాతలు వచ్చి మిగిలిన సొమ్ము పెట్టేందుకు ముందుకు రావాలంటూ పిలుపునిచ్చారు. తాజాగా అధికారిక గ్రామ సందర్శనలో జెసి కార్తీక్ గ్రామానికి చేరుకుని సమస్యలను వివరించేటప్పుడు తాగునీటి సమస్యను జేసీ దృష్టికి తీసుకువెళ్లగా పరిశ్రమ ప్రతినిధులతో మాట్లాడి శుద్ధ జలాల ప్లాంట్ ను వినియోగంలోకి తెచ్చేందుకు తన వంతు సహకారాన్ని అందించినట్లు గ్రామస్తులకు కొంతమేర భరోసా ఇచ్చారు. గ్రామంలో తాగునీటికి ఇబ్బంది సమస్యలను ఇప్పటికైనా పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## శిక్షా సప్త హ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఇఓ



**రేగిడి, జూలై 22, మేజర్‌న్యూస్:** మండలం లోని లచ్చరాయపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో సోమవారం జరిగిన శిక్షా సప్త హ్ కార్యక్రమంలో ఎంఇఓ ప్రసాదరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మండలం లోని అన్ని పాఠశాలల్లో నేటినుంచి ఈనెల 28వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ మేరకు విద్యార్థులు టిఎల్ఎం ను ప్రదర్శించారు.ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు, టీచర్స్ డైరీ, లెసన్ ప్లాన్, వర్క్ బుక్ కరెక్షన్స్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఎం హేమలత, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దేరు జలాశయం నుంచి నీరు విడుదల



**మాడుగుల, జూలై 22, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం పెద్దేరు జలాశయం నుంచి వరద నీటిని విడుదల చేశారు. జలాశయం నీటి మట్టం 136 మీటర్లు కాగా సోమవారం ఉదయానికి 135.95 మీటర్లకు చేరుకుంది. దీంతో అప్రమత్తమైన ఇరిగేషన్ అధికారులు జలాశయం మూడు గేట్లు ఎత్తి దిగువకు 585 క్యూసెక్కుల అదనపు నీటిని దిగువకు విడిచిపెట్టారు. పెద్దేరు నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## సేవలకు వందనం

**పూసపాటిరేగ, జూలై 22, మేజర్‌న్యూస్:** మండలంలోని కంది వలస సమీపంలో ఉన్న మహిమాన్విత షిరిడి సాయి గురు పౌర్ణమి వేడుకలను విజయవంతం చేసిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు, సాయి సేవకులకు ముఖ్యంగా పోలీస్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సాయి గురువు గారైన బొడ్డు విజయరామయ్య ఓ ప్రకటనలో తెలిపారు. షిరిడి సాయి దివ్య క్షేత్రం ఏర్పాటైన 11 ఏళ్లలో తాజాగా నిర్వహించిన గురు పౌర్ణమి వేడుకలకు 25 వేలకు మించి భక్తులు రావడం షిరిడి సాయి ఆశీస్సులు పొందడం ద్వారా భక్తులకు మరింత మంచి జరగాలని విజయరామయ్య అన్నారు. అలాగే ఇంత భారీ కార్యక్రమంలో ప్రశాంత వాతావరణంలో విధులను నిర్వహించిన పోలీస్ సిబ్బంది కూడా ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు విజయరామయ్య స్పష్టం చేశారు. ఇంత భారీ ఎత్తున వచ్చిన సాయిబాబా భక్తులు వచ్చే ఏడాదిలో కూడా రెట్టింపు అవుతారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

## శిధిల పాఠశాలలను పరిశీలించిన డీఈఓ



**మాడుగుల, జూలై 22, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలంలో శిధిలావస్థలో ఉన్న పోతనపూడి, సి హెచ్.గదబూరు, లక్ష్మీపేట పాఠశాలలను జిల్లా విద్యాశాఖాధికారి కె.వెంకటలక్ష్మీ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె స్వయంగా ఫోటోలు తీశారు. అనంతరం ఈ పాఠశాలల పరిస్థితిపై ఎంఇఒ దేవుడమ్మతో చర్చించి వీటి స్థానంలో కొత్త భవనాల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళతానని చెప్పారు. అలాగే పాఠశాలలు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి అక్కడ పరిస్థితులను పరిశీలించాలని ఆదేశించారు.

## మెట్టూరు పంచాయితీలో చెత్త సమస్య పరిష్కరించండి

### యంపిడిఓకు పిర్యాదు చేసిన దేశంపార్టీ మండల ప్రధాన కార్యదర్శి గెడ్డవలస



**కొత్తూరు,జూలై 22, మేజర్‌న్యూస్:** మండలం లోనిమెట్టూరు పంచాయితీలో చెత్త సమస్య ను తక్షణమే పరిష్కరించాలని మం డల దేశం పార్టీ ప్రధాన కార్య దర్శి గెడ్డవలస కాక మలాకరరావు సోమ వారం స్థానికయంపిడిఓ కు పిర్యాదు చేశారు. యంపిడిఓ తరపునకార్యాలయం సూపరెండంట్ బి వి ఆర్ ప్రసాదరావు కు పిర్యాదు కాఫీని అందజేశారు.మెట్టూరు పంచాయితీ లో పలుచోట్ల ఎక్కడిక్కడే చెత్త గుట్టలుగుట్టలుగా పేరుకు పోయిందని, పారిశుధ్యం లేక పోవడం వలన సీజనల్ వ్యాదులు ప్రబల కుండాచర్యలు చేపట్టాలని కోరారు. గత ప్రభుత్వంలో అనేక సార్లు చెత్త సమస్య ను అధికారుల దృష్టికి తీసుకొనివచ్చినా ఎటువంటి చర్యలు చేపట్టలేదని అయనన్నారు.పారిశుధ్య పనులు చేపట్టేందుకుస్వచ్ఛ భారత్ , స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో భాగం గా పంచాయితీ పరిధిలో తడి పొడి చెత్త కోసంకొన్ని లక్షల ప్రజా ధనం తో వాహనం పంచాయితీ కి కేటాయించారని, అది పంచాయితీ వారు వినియోగించక పోవడం వలన తుప్పు పట్టి పోతుందనిఆయనపేర్కొన్నారు. ఎన్నికల ముందు చెరువులో చెత్త తీయడం, మెట్టూరు సెంటర్‌లో కాలువలు శుభ్రంచేసిన పంచాయితీ వారు ఎన్నికల తర్వాత ఎక్కడి చెత్త అక్కడే కుప్పలు తెప్పలు గా ఉన్న పంచాయతీ వారు పట్టించుకొనక పోవడంతో దుర్గంధం వెదజల్లుతోందని ఆయన అన్నారు.చెత్తకోసం ఇచ్చిన తోపుడుబళ్ళు ఇతర పనులకు వినియోగిస్తున్నారని, పారిశుధ్య కార్మికుడు వలస పోయాదని అన్నారు. గతంలో పారిశుధ్యం పై జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆయన అన్నారు.

## వసపవద్ద ప్రభుత్వ గిడ్డంగుల హమాలీలు ఆందోళన

### -నిలిచిపోయిన లోడింగ్ , అన్ లోడింగ్‌లు
### -పాతపట్నం ఎమ్మెల్యే సిప్పార్సులు తెచ్చిన తంటా



**కొత్తూరు,జూలై 22, మేజర్‌న్యూస్:** మండలం లోని వసప వద్దగల ప్రభుత్వ సివిల్ సప్లై గోదాం లో కొంతమందిని కూలీలు గా చేర్చుకోవాలని గోదాం మేనేజర్‌కు పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఇచ్చిన సిపార్స్ లెటర్, గొడాం హమాలీలు ఆందోళనకు దారి తీసింది. ఎమ్మెల్యే సిపార్స్ తో కొత్తగా చేర్చుకొన్న హమాలీలు వలన తమకు అన్యాయం జరుగుతుందిని ఇంతవరకు పనిచేస్తున్న హమాలీలు సోమవారం టెంట్ వేసి ఆందోళన చేపట్టారు. ప్రస్తుతం సివిల్ సప్లై గోడాంలో యాభై ఐదు మంది హమాలీలు పనిచేస్తున్నారు. వీరు కాకుండా అనధికారికంగా పనిచేస్తున్నారు. వీరికి గోడాం కాంట్రాక్టర్ ద్వారా దినసరి కూలీ చెల్లిస్తున్నారు. ఇదిలా ఉండగా 2017 నుండి యాభై ఐదు మంది హమాలీలు పని చేస్తున్నారు. వీరికి కాంట్రాక్టర్ ద్వారా పి యఫ్ , తదితర సేవింగ్స్ కడుతున్నారు.ఐతే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి సిఫార్స్ తో గిడ్డంగుల మేనేజర్ ఇరవై మంది హమాలీలు చేర్చుకొన్నారు. గతం లో పనిచేసిన వారు, రెడ్డి శాంతి సిపార్స్ లతో చేర్చు కొన్నవారు కలసి రోజు వారీ కూలీ సర్దుకొనేవారు. అనధికారికం గా పనిచేస్తున్న వారిలో స్థానంలో కొంతమందిని చేర్చు కోవాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సిఫార్స్ చేసినట్లు వెళ్ళడైంది. మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి గతంలో సిఫార్స్ ల మేరకు చేర్చుకొన్న వారిలో సుమారు ఆరుగురు వాలంటీర్లు పనిచేస్తున్నట్లు తెలిసింది. హమాలీలు ఆందోళనతో నిలిచిపోయిన లావాదేవిలతో పరిష్కారం కొరకు సివిల్ సప్లై ఉన్న తాధికారుల ఆదేశాలు మేరకు గోడాం కాంట్రాక్టర్ వచ్చి హమాలీలు చర్చలు జరుపుతున్నారు. ఏదేమైనా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సిఫార్స్ ల మేరకు తమకు హమాలీలు గా చేర్చుకోవాలని కొత్త వారు పట్టుబడుతున్నారు.

## అవగాహన లేని ఆర్ఎంపీల వైద్యంతో ప్రజలు ప్రాణాలకు పొంచి ఉన్న ప్రమాదం

### -సీపియం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొల్లి గంగునాయుడు ఆరోపణ
### -వైద్యాధికారి చీటీపై మందులివ్వాల్సిన యాజమాన్యం వైద్యంతో ప్రజలు ప్రాణాలుతో చెలగాటం



**మక్కువ, జూలై 22, మేజర్‌న్యూస్:** అవగాహన లేని, అవసరానికి మించి వైద్యం చేస్తున్న ఆర్ఎంపి లకు అవగాహన కల్పించాలని, వైద్యాధికారి చీటిపై మందులివ్వాల్సిన యాజమాన్యం మెడికల్ షాపుల్లో వైద్యం చేస్తూ ప్రజలు ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొల్లి గంగు నాయుడు ఆరోపించారు. సోమవారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని యం నిఖిలతో ముఖా ముఖీ మాట్లాడిన ఆయన ఏజెన్సీ ప్రాంతంలో జ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో మక్కువ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. మక్కువ ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో మలేరియా, డెంగ్యూ, జ్వరాలకు టెస్టింగ్ పరికరాలు, మందులు అందుబాటులో వున్నాయని ఆమె తెలిపారన్నారు. ఇతర పిహెచ్సిల పరిధిలో ఉన్న రోగులు కూడా యిక్కడకు వస్తున్నారని, ఒకవేళ మందులు చాలనిపక్షంలో ఆయా పిహెచ్సిల నుండి కూడా తెప్పించి రోగులకు అందజేయడం జరుగుతుంధన్నారు. దీనితోపాటు ఇతర విషయాలును మేము పరిశీలించగా, మండల కేంద్రంలో దుగ్గేరు ప్రాంతం నుండి అధిక సంఖ్యలో వస్తున్న గిరిజనులు ఆర్ ఎంపి లను ఆశ్రయిస్తున్నారన్నారు. మక్కువ పిహెచ్సికి శంబర, మామిడిపల్లి, తోనాం పిహెచ్సిల పరిధిలో ఉన్న దుగ్గేరు, సిరివర, కొదమ, జగ్గుదొరవలస ప్రాంతాల గిరిజనులుకు మక్కువకు నేరుగా రవాణా సౌకర్యం అందుబాటులో లేనందున ఆ గిరిజనులు కూడా మక్కువ పీహెచ్సీనీ ఆశ్రయిస్తున్నారని, ఇక్కడ రోగులు తాకిడి ఎక్కువగా ఉన్నందున గిరిజనులు ఎక్కువ మంది మక్కువలో ఉన్న ఆర్ఎంపి లను ఆశ్రయిస్తున్నారన్నారు. ఇదే అదునుగా కొంతమంది ఆర్ఎంపీలు ప్రాథమిక వైద్యం అందిస్తున్నప్పటికీ కొంతమంది మాత్రం అవసరానికి మించి వైద్యం చేస్తున్నారన్నారు. ఇంకొంత మంది ఆర్ఎం పిలు అయితే పూర్తిగా ఆపరేషన్లే చేస్తున్నారన్నారు., ఇలా ఆర్ఎంపిలు ఆపరేషన్లు చేయడం వలన గిరిజన ప్రాంతాల్లో మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నాయన్నారు., ఆర్ఎంపిలే కాకుండా మక్కువలో కొన్ని మెడికల్ షాపు ల్లో కూడా యాజమాన్యం ఇన్ పేషెంట్లుగా వైద్యం అందిస్తున్నారని, ఇది తెలిసినా డ్రగ్స్ కంట్రోల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించి, మామూళ్లకు అలవాటు పడి చూసి చూడనట్లు పోతున్నారన్నారు.. మెడికల్ షాపు యజామానులు ఎక్కువ శాతం శాంపిల్ డ్రగ్ వాడుతున్నారని, వీటివలన కొంత మందికి ఆరోగ్యం వికటించి ప్రాణాలు పోయిన సంఘటనలు కూడా కోకొల్లలు., ప్రభుత్వాలు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సౌకర్యాలు మెరుగు పరచాలని డిమాండ్ చేశారు., మక్కువ పీహెచ్సిలో కాళిగా ఉన్న సూపర్ వైజర్, ఆయుర్వేద డాక్టర్, అయుర్వేద కాంపౌండర్ పోస్టులు భర్తీ చేయాలని, శంబర పిహెచ్సి లో కాళిగా ఉన్న పోస్టులను బర్తీ చేయాలని డిమాండ్ చేశారు. శంబర, మామిడిపల్లి, తొనాం పిహెచ్సికు రహదారులు లేక వెళ్లలేని దుగ్గేరు, కొదమ, శిరివర, జగ్గుదొర వలస ప్రాంతాల గిరిజనులుకు అందుబాటులో ఉన్న దుగ్గేరు లేదా ఎర్ర సామంతవలసలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు., అవసరానికి మించి వైద్యం చేస్తున్న ఆర్ఎంపి లకు జిల్లా డిఎం అండ్ హెచ్ఓ ఆధ్వర్యంలో హెచ్చరికలు జారిచేస్తూ వారికి అవగాహన కల్పించాలని కోరారు, అలాగే మెడికల్ షాపు యజమానులకు డ్రగ్ ఇన్స్పెక్టర్ సమక్షంలో మెడికల్ షాపుల్లో వైద్యం చేయకుండా హెచ్చరికలు జారీ చేసి వారిని కూడా వైద్యం చేయకుండా నివారించాలని కోరారు.

## టీడీపీ నాయకులు శాంతి యుతమైన పాలన అందించటానికి కృషిచేయాలి

### ఎంపీపీ జెడ్పీటీసీ



**వంగర, జూలై 22, మేజర్‌న్యూస్:** మండలంలో టీడీపీ నాయకులు శాంతి యుతమైన పరిపాలన అందించేందుకు కృషి చేయాలని ఎంపీపీ యు సురేష్ ముఖర్జీ,జెడ్పీటీసీ ప్రతినిధి కరణం సుదర్శన రావులు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావే శంలో మాట్లాడారు. తెలుగు దేశం నాయకులు ఉద్యోగులను,చిరుద్యోగులనుఒత్తిడికి గురిచేస్తున్నారని, కొందరిపై చర్యలకు దిగడం అన్యాయమన్నారు.మండల అభివృద్ధికి అధికార పార్టీనాయకులు సహకరించాలన్నారు.మండల అభివృద్ధికి తమతో సహా, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సహకరిస్తామని వెల్లడించారు.ప్రజలకు మంచి చేయటానికి ముందుకు రావాలని కోరారు.వైసీపీ ప్రభుత్వంలో ఎటువంటి రాజకీయ వేధింపులు లేవని,పార్టీల కతీతంగా సంక్షేమ పథకాలు, సుపరిపాలన అందించామని, ఎవరిపై ఎటువంటి వివక్షత చూపలేదన్నారు. రానున్న రోజుల్లో టీడీపీ నాయకులు ఉద్దేశ్య పూర్వకంగా తప్పుడు ఫిర్యాదులు చేయటం, కక్ష సాధింపు చర్యలకు వంటిసంప్రదాయాలను తీసుకు రావద్దన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సురేష్ ముఖర్జీ, జెడ్పీటీసీ ప్రతినిది కరణంసుదర్శన రావు, మగ్గూరు సర్పంచ్ పోలిరెడ్డి రమేష్ కొప్పర సర్పంచ్ తదితరులు ఉన్నారు.

## నూతన విద్యా విధానం ద్వారా రాష్ట్ర పాఠశాల విద్య అస్తవ్యస్తంలి

### ఏ పి టి ఎఫ్



**బొబ్బిలి, జూలై 22, మేజర్‌న్యూస్:** మంచి, చెడులను ఆలోచించకుండా గత ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో అమలుచేసిన సంస్కరణలు వల్ల రాష్ట్ర పాఠశాల విద్య అస్తవ్యస్తంగా తయారైందని విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు తీవ్ర ఆందోళలో ఉన్నారని ఏ పి టి ఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె సి రాజు విచారం వ్యక్తం చేశారు. సోమవారం ఎన్ జి ఓ హోమ్ లో ఏ పి టి ఎఫ్ ఆధ్వర్యంలో నూతన విద్యావిధానం -పాఠశాల విద్య పై నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ మన ప్రక్కన ఉన్న తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఉత్తరాది రాష్ట్రాలైన ఢిల్లీ, పంజాబ్ నూతన విద్యావిధానాన్ని అమలు చేయడం లేదని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తమ సొంత విద్యావిధానాన్ని తయారు చేసుకొని అమలు పరుస్తూ ఉన్నత ప్రమాణాలు గల విద్యను ఆ రాష్ట్ర విద్యార్థులకు అందిస్తున్నాయన్నారు. మన రాష్ట్రంలో కూడా సొంత విద్యా వ్యవస్థను రూపొందించుకొనే అవకాశం వున్నా కేంద్రం మెప్పు కోసం గత వై సి పి ప్రభుత్వం ఒంటెద్దు పోకడతో ఎన్ యి పి ని అమలు చేసిందన్నారు. ఎన్ ఈ పి విద్యను కాషాయకరణను చేసిందన్నారు.చరిత్ర వక్రీకరణలు చేసిందన్నారు. శాస్త్రీయ పద్ధతులను మరుగున పడేసిందన్నారు. ఆయా రాష్ట్రాల భాష సంస్కృతి,సంప్రదాయాలకు ప్రాధాన్యత లేకుండా చేసిందన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి పద్మావతి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ ఈ పి అమలు చేయడం తో ప్రాథమిక విద్య ,పాఠశాలలు మనుగడ ప్రసనార్ధకం అయ్యిందన్నారు ఆశాస్త్రీయమైన 84,85,117 జి ఓ ల అమలుతో పాఠశాల విద్య సంక్షోభంలో పడిపోయిందన్నారు. నేటికి పాఠశాలలో ఏ మాధ్యమంలో భోదించాలో స్పష్టత లేదు.. విద్యార్థులు ఏ మాధ్యమంలో పరీక్షలు రాయాలో తెలియదు.ఒకే సిలబస్ రెండు రకాల పరీక్షలు ,అంతా గందరగోళం జిల్లా గౌరవాధ్యక్షులు జోగి నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగం ,పాఠశాల విద్యపై దృష్టి పెట్టాలి, 117 జి ఓ ను రద్దు చేసి విద్యారంగాన్ని కాపాడాలి అస్పష్టమైన అంశాలపై స్పష్టత నివ్వాలి. ఎన్ ఈ పి రాష్ట్రంలో అమలు చేసి 4 సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో పాఠశాలల్లో వారోత్సవాలు నిర్వహించటాన్ని పునః సమీక్ష చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సి హెచ్ జె ప్రవీణ్ కుమార్. ఎల్లయ్య, సింహాచలం, రామకృష్ణ లక్ష్మణ రావు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు దూరంగా విద్యకు దగ్గరగా

### విద్యార్థుల భవిత విద్యనని ఎస్సై రమేష్ పిలుపు



**తెర్లాం, జూలై 22, మేజర్‌న్యూస్:** విద్యార్థుల జీవితాలను మార్చేది విద్యనని అందుకు విద్యకు చేరువుగా డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ఎస్సై ఆర్ రమేష్ పిలుపునిచ్చారు .సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి మన జీవితాలను మార్చేందుకు పునాదిగా భావించి బాగా చదవాలన్నారు మత్తు పదార్థాలకు ధూమపాన తాగుడుకు అలవాటు కాకుండా చదివే సర్వస్వమని భావించి చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. ముఖ్యంగా నిజాయితీ క్రమశిక్షణ సత్రువర్తన కలిగి ఉండాలని తల్లిదండ్రుల పట్ల అనురాగాన్ని గురువును దైవంగా భావించి విద్యను అభ్యసించాలని ఆయన పిలుపునిచ్చారు. చదువులో పోటీ తత్వం కలిగి ఉండాలని ఎప్పుడూ కూడా ఎదుగుదల కోసం పోటీ పడాలి తప్ప, కక్ష సాధింపులు కోసం పోటీ తత్వం పనికిరాదని అలాంటి ఆలోచన రాకూడదని హితవు పలికారు. అందుకు ప్రతి విద్యార్థి చదివే పరమావిధిగా భావించి మీ జీవితాలను భవిష్యత్తును చక్కదిద్దుకోవడానికి విద్యను అభ్యసించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయనతో పాటు ప్రధాన ఉపాధ్యాయులు ఆర్ ఈశ్వరరావు ఉపాధ్యాయులు చప్పనాగేశ్వరరావు పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మీ అందరి సహకారం మరువలేనిది

### పీవో శుభం బన్సల్



**సీతంపేట, జులై 22, మేజర్‌న్యూస్:** సీతంపేట ఐటిడిఎలో పనిచేయడం చాలా ఆనందంగా ఉందని, ఎన్నికల సమయంలో మీ అందరి సహకారం మరువలేనిదని అన్నారు. సోమవారం సీతంపేట పీవో గా పనిచేస్తూ తిరుపతి జేసీగా బదిలీపై వెళు తున్న శుభం బన్సల్ కు ఐటిడిఎ అధికారులు సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సంధర్భంగా పలువురు అధికారులు పీవోగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏపీవో గణేష్, ఈఈ సింహాచలం, డీడీ అన్నదొర, ఏవో విజయరాణి, ఎంపిడివో గీతాంజలి, తహసీల్దార్, ఎన్ ఆర్ఈజీయస్ ఏపీడి, ఏఎంవో కోటిబాబు ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భీమా పరిష్కారాల వేగ వంతానికి కృషి




**రామభద్రపురం, జులై 22, మేజర్‌న్యూస్:** భారతీయ స్టేట్ బ్యాంకులో నమోదు చేసుకున్న ఖాతాదారుల భీమా పరిష్కారాల వేగ వంతానికి కృషి చేస్తున్నామని స్థానిక బ్రాంచ్ మేనేజర్ హరీంద్ర తెలిపారు. సోమవారం బ్రాంచ్ ఆవరణలో ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన చొక్కాపు మురళీ వారసులు జయమ్మకు 2లక్షల భీమా క్లెయిమ్ చెక్ అందజేశారు. ఈ సందర్భంగా హరింద్ర మాట్లాడుతూ మృతుడు మురళీ తమ బ్యాంకు ఖాతా దారునిగా ఉంటూ ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా పాలసీలో కేవలం రూ.436 చెల్లించి చేరారన్నారు. ఇప్పుడు వారి కుటుంబానికి అండగా ఈ పాలసీ నిలిచిందన్నారు. ప్రతీ ఖాతా దారుడు తప్పనిసరిగా జీవన జ్యోతి,సురక్ష భీమా యోజనా పథకాల్లో చేరాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ కిరణ్ కుమార్,క్యాష్ ఇన్చార్జి హరికృష్ణ,సర్వీస్ మేనేజర్ రమేష్,సిబ్బంది లక్షుం నాయుడు, శ్రావణి, ధర్మారావు, బీసీపాయింట్ ప్రతినిధి పీవీ సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

## సులభతర భోదనకు టిఎల్ఎం దోహదం

### ఎం ఈ ఓ చిన్నవాడు



**సంతబొమ్మాళి, జులై 22, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు సులభతర భోదనకు భోధానోప కారణాలు (టి ఎల్ ఎం ) ఎంతో దోహద పడతాయని మండల విద్యాశాఖాధి కారి జలుమూరు చిన్నవాడు అన్నారు. సంతబొమ్మాళి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో శిక్షా సప్తః వారం రోజులు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన టి ఎల్ ఎం మేళా లో ఎం ఈ ఓ ముఖ్య అతిధి గాపాల్గొన్నారు. గ్రామపెద్దలు,ఉపాధ్యాయులు సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అంగూరు రామారావు మేళా ను ప్రారంభించారు. ఈ మేళా లో ఎం ఈ ఓ మాట్లాడుతూ పాఠశాల లో ఉండే వస్తువులు తో విద్యార్థుల కు సులభం గా అర్థమయ్యే విదంగా తయారు చేసే బోధానోపకరణాలు విద్యాబోధనలో ఎంతో ఉపయోగపడతాయాన్నారు. లో కాస్ట్ నో కాస్ట్ తయారు చేయాలనీ ఎం ఈ ఓ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లఖినాన వెంకటరమణ, నరసింహమూర్తి, హరిప్రసాద్, ఆనందరావు, సిమ్మన్న, ఎల్వి రమణ, మయూరి, భవాని, రోజారమణి, రజిని, పావని, విద్యార్థులు తల్లి దండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఆధార్ దిద్దుబాట్లు తాసిల్దార్ ఆకుల సులోచన రాణి



**రామభద్రపురం, జులై 22, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో నేటి నుంచి 27 తారీకు వరకు ఆధార్ కార్డులు దిద్దుబాటు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ ఆకుల సులోచన రాణి తెలిపారు సోమవారంఆ మేవిలేకరులతో మాట్లాడుతూ ముఖ్యంగా పుట్టిన తేదీ సంబంధించి విఆర్వోలు ధ్రువీకరణ పత్రం తీసుకోవలసిన ఉందని ఆమె తెలిపారు మూడు సెంటరు లు ద్వారా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని అమేకోరారు అలాగే భూమి రీ సర్వేలో సబ్ డివిజన్ సర్వర్ ఆగిపోవడంతో ఈ సర్టిఫికెట్లు తేవడం లేదని తెలిపారు 590 కౌలు రైతుకు కార్డులు అందించేందుకు లక్ష్యం పెట్టుకున్నామని దీనికి అర్హులైన వారంతా దరఖాస్తు చేసుకోవాలని కోరారు ఈ సమావేశంలో హెచ్ డి టి సుబ్బారావు కూడా పాల్గొన్నారు.

# జూలై 22 (పీఐ)దినోత్సవం



వంగర, జూలై 22, మేజర్‌న్యూస్:వంగర మండలంలోని యు కే గుమ్మడ పాఠశాలలో దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పై అనే గ్రీకు అక్షరం ఆకారంలో పిల్లలు కూర్చొని అలరించారు. పై అంటే వృత్త చుట్టుకొలతకి, దాని వ్యాసానికి మధ్య నిష్పత్తి అని దీనిని విలియం జోన్స్ కనుక్కొన్నారని గణిత ఉపాధ్యాయులు తెల్పారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎన్ వీవీ ఎస్ సోమేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయుడు రమేష్ మృతి

## సంతాపం తెలిపిన ప్రెస్‌క్లబ్ సభ్యులు



కోటబొమ్మాళి, జూలై 22, మేజర్‌న్యూస్: సీనియర్ పాత్రికేయుడు పట్నాయకుని రమేష్ (60) ఆదివారం రాత్రి మృతిచెందారు. గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శ్రీకాకుళం రాగోలు జేమ్స్ అసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలంలో కళింగజ్యోతి, విశాఖసమాచారంతో పాటు పలు దినపత్రికల్లో రిపోర్టర్‌గా పనిచేశారు. రమేష్ మృతి పట్ల కోటబొమ్మాళి ప్రెస్‌క్లబ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శించారు. రమేష్ మృతి పట్ల పాత్రికేయులు తిర్లంగి రవికుమార్, గేదేల పాపారావు, సనపల రమేష్, కల్లేపల్లి శివప్రసాద్, బలగ తేశ్వరరావు, వి. సాయి, జి.అప్పన్న, ఆర్. రమేష్, డి.వి.రమణ, ఎస్.పీ.ఎన్ రాజు స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సంతాప సభ నిర్వహించారు.

# మంత్రులతో భేటీ అయిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

## పెండింగ్ సమస్యలపై పరిష్కారమే ధ్యేయంగా



నరసన్నపేట, జూలై 22, మేజర్‌న్యూస్: నరసన్నపేట నియోజకవర్గంలో దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను రాష్ట్ర మంత్రులు దృష్టికి తీసుకెళ్లిన నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి. సోమవారం నుండి ప్రారంభమైన శాసనసభ సమావేశాల్లో పాల్గొనేందుకు అమరావతి వెళ్లిన శాసనసభ్యులు నియోజకవర్గ సమస్యలపై వివిధ మంత్రులతో కలసి సమస్యలను పరిష్కరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. నరసన్నపేట నియోజకవర్గంలో గత ఐదేళ్లుగా అపరిష్కృతముగా ఉన్న సమస్యలను ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలని, గత ఐదేళ్లుగా నరసన్నపేట నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని వివరిస్తూ, నియోజకవర్గ అభివృద్ధి ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా సహకరించాలని విజ్ఞప్తి చేస్తూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల వీరాంజనేయులు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తో ప్రత్యేకంగా భేటీ అయిన రమణమూర్తి. నరసన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు మంత్రుల సహకారాన్ని అభ్యర్థించిన శాసనసభ్యులు. ఈ సందర్భంగా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రులు హామీ ఇచ్చారని శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి తెలియజేశారు.

# మొబైల్ ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి

కోటబొమ్మాళి, జులై 22, మేజర్‌న్యూస్: ఈనెల 23నుంచి 27వ తేదీ వరకు ఆధార్ సెంటర్ లేని సచివాలయ పరిధి గ్రామాల్లో మొబైల్ ఆధార్ క్యాంపులు నిర్వహించటం జరుగుతుందని ఈ అవకాశాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి వై. పద్మజ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం నుంచి శనివారం వరకు ఉదయం 10 గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకు షెడ్యూల్ ప్రకారం గ్రామాల్లో మొబైల్ క్యాంపులు నిర్వహించటం జరుగుతుందని ఆధార్ సమస్య ఉన్న ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు.

# ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం

## జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసినాయుడు



శ్రీకాకుళం, జూలై 22, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశం మేరకు శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జునైద్ అహ్మద్ మౌలానా సూచనపై నేడు కార్యదర్శి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఆర్ సన్యాసినాయుడు అంపోల్లోని జిల్లా జైలును సందర్శించి ఖైదీలకు అందుతున్న ఆహారము మరియు ఇతర సదుపాయాల పై ఆరా తీశారు ఈ సందర్భంగా జడ్జిగారు ఖైదీల అందరితో వ్యక్తిగతంగా ముచ్చటించి వారికి అందుతున్న ఆహారం నాణ్యతను పరిశీలించారు ఖైదీల అందరితో మాట్లాడి ఎవరికైనా న్యాయ సహాయం కావాలంటే లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం ద్వారా కేసులు ఉచితంగా చేయబడతాయని కావునని న్యాయ వాదిని పెట్టుకునే ఆర్థిక స్తోమత లేని వారు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకు దరఖాస్తు చేసుకున్న తక్షణమే వారి కేసును లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం కు అందించి ఉచితంగా కేసు నడిపించబడుతుందని తెలియజేశారు.

# ముక్తాపురం పాఠశాలలో వర్షపు నీరు



మెలియాపుట్టి, జులై 22, మేజర్‌న్యూస్: మెలియాపుట్టి మండలంలోని ముక్తాపురం ప్రాథమిక పాఠశాల ఆవరణలో నీటి నిల్వలు ఉండడంతో కనీసం పాఠశాలకు వెళ్లడానికి దారి లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు . సోమవారం పాఠశాలకు వెళ్లడానికి ఉన్న ఏకైక రహదారి నీటితో నిండి ఉండడంతో.. విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాకాలం వస్తే ఇదే సమస్య ఎదురవుతుందని, గతంలో ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టిలోకి సమస్యను తీసుకెళ్లినప్పటికీ సమస్య గురించి పట్టించుకునే వారే లేకపోయారని గ్రామానికి చెందిన పలువురు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతిని స్పందించి సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

# జిల్లాలో పీజీ సెంటర్లు ఏర్పాటు చేయాలి

## - ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు

## -జిల్లా ప్లీనరీ సమావేశంలో తీర్మానం



పార్వతిపురం రూరల్, జూలై 22, మేజర్‌న్యూస్: ఉన్నత విద్యను అందించడంలో గత ప్రస్తుత ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి రామ్మోహన్ విమర్శించారు. సోమవారం జిల్లా కేంద్రంలో గల గిరిజన సామాజిక భవనంలో ఎస్ఎఫ్ఐ 31 వ ప్లీనరీ జరగా ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడితూ ప్రభుత్వ వైఫల్య పాలన విధానాల వల్ల విద్యారంగం గతి గాడి తప్పుతుందని, ప్రాథమిక విద్యను తునా తునకలం చేస్తుందని, నేటికీ నీట్ స్కామిని బట్టబయలు చేయకపోవడంప్రభుత్వ పాత్ర క్షుణ్ణంగా కనిపిస్తుందని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోవడం అన్యాయమని వాపోయారు. మన్యం జిల్లా ఏర్పడి మూడేళ్లు కావస్తున్న కొన్ని ప్రాంతాలలో ప్రభుత్వ జూనియర్ డిగ్రీ పిజి సెంటర్లు లేకపోవడం అన్యాయమని మండిపడ్డారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు, చెడు వ్యసనాలతో దూరంగా ఉండాలని, విద్యారంగంలో వ్యవస్థలో జరుగుతున్న ప్రతి ఒక్క మోసానులను, ప్రభుత్వ కుట్రలను వ్యతిరేకించాలనిపిలుపునిచ్చారు. అనంతరం ప్లీనరీ తీర్మానాలను ప్రవేశపెట్టారు.ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ ఇవ్వాలనీ, మధ్యాహ్నం భోజన పథకం అమలు చెయ్యాలనీ, డిగ్రీ ఆన్లైన్ అడ్మిషన్ విధానాన్ని రద్దు చెయ్యాలని, 100% సీట్లు కన్వీనర్ కోటలోనే భర్తీ చెయ్యాలని, ఆరు నెలలుగా బకాయిలు ఉన్న మెనూ చార్ట్ వెంటనే విడుదల చెయ్యాలని, పెండింగ్ లో ఉన్న విద్యా దీవెన విడుదల చెయ్యాలని, పార్వతీపురంలో మహిళ జూనియర్ కళాశాల నిర్మించాలని, పాలకొండ మండల కేంద్రంలో పోస్టుమట్రిక్ కాలేజీ బాయ్స్ హాస్టల్ ను సొంత భావనం నిర్మించాలని, సీతంపేట, గుమ్మలక్ష్మీపురం, మక్కువ, పాచిపెంట సీతానగరం, కొమరాడ మండల కేంద్రాల్లో డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయాలని, వీరఘట్టం గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ని సంత భవనం నిర్మించాలని, పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, కార్పొరేట్ స్కూల్స్, కాలేజ్ లలో ఫీజులు, పుస్తకాలు నియంత్రణ చెయ్యాలని, జిల్లాలో దారుణమైన పరిస్తితి లో ఉన్న సంక్షేమ హాస్టల్ బిల్డింగ్లు వెంటనే నిర్మించాలని ఇకనైనా ప్రభుత్వ ఉన్నత అధికారులు స్పందించి ప్లీనరీ తీర్మానాలను పరిష్కరించాలని, లేకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. 17 మందితో నూతన జిల్లా కమిటీ ఎన్నిక జిల్లా అధ్యక్షులు కే. రాజు కార్యదర్శి డి.పండు తో పాటు, జిల్లా కోశాధికారిగా అఖిల్, గర్ల్స్ కన్వీనర్ రోజా, ఉపాధ్యక్షులుగా గంగారాం, సహాయ కార్యదర్శిగా పి. రాజశేఖర్ మరియు జిల్లా కమిటీ సభ్యులుగా పదకొండు మందిని ప్లీనరీ ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

# భోధనా సామాగ్రి ద్వారా విద్యార్థులలో సృజనాత్మకను పెంపొందించవచ్చు

## మండల విద్యాశాఖాధికారులు అప్పలరాజు, ప్రతాప్‌లు

కోటబొమ్మాళి, జులై 22, మేజర్‌న్యూస్: పాఠశాలలో భోదనా సామాగ్రి (టి.యల్.యం) నిర్వహించుట ద్వారా విద్యార్థులలో దాగివున్న సృజనాత్మక ఆలోచనలను పెంపొందించడాని దోహదపడతాయని మండల విద్యాశాఖాధికారులు ఎస్. అప్పలరాజు, ఎల్‌వీ. ప్రతాప్‌లు అన్నారు. శిక్ష సప్తహ కార్యక్రమంలో భాగంగా సోమవారం కోటబొమ్మాళి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో టీఎల్ఎం ( భోదనా సామాగ్రి దినోత్సవం )ను వీరు ప్రారంభించారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ 2020) 4వ వార్షికోత్సవ సందర్భముగా ఈ నెల 22 నుంచి జిల్లాలోని అన్ని పాఠశాలల్లో 'శిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని శ్రీకాకుళం జిల్లా విద్యాశాఖాధికారి, అదనపు ప్రాజెక్ట్ సంచాలకులు, సమగ్ర శిక్ష వారు ప్రతి పాఠశాలలో ఈ కార్యక్రమాలు తప్పక జరపాలి అని ఆదేశించారన్నారు. జిల్లా వ్యాప్తంగా జరుపుకుంటున్న ఈ వేడుకల నిర్వహణలో మన మండలం ముందంజలో ఉండాలని ఉపాధ్యాయులను కోరారు. జాతీయ నూతన విద్యా విధానం ప్రవేశపెట్టిన తర్వాత పరివర్తనాత్మక సంస్కరణలపై, దేశవ్యాప్తంగా విద్యాభివృద్ధి చేయడంలో నిబద్ధతను



తెలియజేసేదిశగా ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. ఇందులో విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానికులు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్. ఆనందరావు ,ఉపాధ్యాయులు సూర్యనారాయణ, యర్నాగుల వాసుదేవరావు, మంచాల సీతారాం, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దలు హాజరయ్యారు.

# నాణ్యతతో కూడిన పరిష్కారాన్ని అందించాలి

## -మీ కోసంలో 151 అర్జీల స్వీకరణ

## -జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



శ్రీకాకుళం,జూలై 22 , మేజర్‌న్యూస్: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(మీకోసం) లో అందిన అర్జీలకు నాణ్యతతో కూడిన సత్వర పరిష్కారాన్ని అందించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(మీకోసం) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతి రావు, డిఆర్డిఎ, పి.డి కిరణ్, సిఈఓ జిల్లా పరిషత్ వెంకటేశ్వర రావు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ధరఖాస్తులను నాణ్యతతోపాటు నిర్దేశించిన సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీలించి నాణ్యతతో వాటి పరిష్కారానికి సంబంధించిన అర్జీని వెబ్ సైట్ లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. అర్జీలను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని తెలిపారు. న్యాయ సంబంధమైన సమస్యల అర్జీలను పరిష్కరించడంలో అధికారులు తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ప్రతి అర్జీని సంబంధిత ప్రధాన అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి ఎండార్స్ మెంట్ ఇవ్వాలని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ వారికి అర్జీలు సమర్పించారు. అర్జీల స్వీకరణ కార్యక్రమానికి ముందుగా జిల్లాలో గత నాలుగు రోజులనుండి పడిన భారీ వర్షాలకు శాఖల వారీగా ఏర్పడిన నష్టాలపై సంబంధిత శాఖలైన వ్యవసాయ, మత్స్య, రహదారులు భవనాలు, ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి ఆరా తీశారు. మీకోసం ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో కెఆర్సి ప్రత్యేక ఉప కలెక్టర్ సుదర్శనదొర, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి బి.మీనాక్షి, డ్వామా పి.డి చిట్టి రాజు, డిసిహెచ్ఎస్ డా.రాజ్యలక్ష్మి, జిల్లా ఉద్యాన అధికారి ఆర్.వి ప్రసాద రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# 10వ తరగతి టాపర్స్ కు రామరాజు అభినందన పురస్కారం ప్రదానం



పాతపట్నం, జూలై 22, మేజర్‌న్యూస్: పాతపట్నం మండలం రొంపివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్ల కుమారస్వామి అధ్యక్షతన, పాతపట్నంనకు చెందిన రామరాజ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో 2023 ౨24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రొంపివలసలో ప్రథమ స్థానంలో నిలిచిన అగతముడి మోహిత్ కుమార్ (566/600). ద్వితీయ స్థానంలో నిలిచిన కిక్కర జగదీశ్వరరావు( 541/600) మార్కులు .వీరికి రామరాజు అభినందన పురస్కారం, నగదు పురస్కారం ముఖ్య అతిథి రొమదల సర్పంచ్ ఎం. అప్పలనాయుడు చేతుల మీదుగా ప్రదానము చేయడమైనది. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ-విద్యార్థులు ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చునని అన్నారు. ఈ సంవత్సరం ఫలితాలను స్ఫూర్తిగా తీసుకొని వచ్చే సంవత్సరం ఇంకా మంచి ఫలితాలు తీసుకురావాలని కోరారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి, పింగళి వెంకయ్య చిత్రపటానికి, దోకిపర్తి షణ్ముఖరావు చిత్రపటానికి మొదటిగా పూలమాలలు వేయడం అయినది. జూలై 22 1947వ తేదీన పింగళి వెంకయ్య రూపొందించిన త్రివర్ణ పతాకాన్ని భారత జాతీయ జెండాగా రాజ్యాంగ సభ ఆమోదించిన సందర్భంగా.జడ్పీ. హెచ్ స్కూల్. రొంపివలస ప్రథమ ప్రధానోపాధ్యాయులు, రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు అయిన దోకిపర్తి షణ్ముఖరావు మాస్టారు జ్ఞాపకార్థం ఈకార్యక్రమం నిర్వహించడమైనది. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్ల కుమారస్వామి కి, విద్యార్థుల తల్లిదండ్రులు అగతముడి భగవాన్దాస్ దంపతులకు, కిక్కర పాపయ్య కు ట్రస్టు తరుపున ఘనమంగా సన్మానం చేయడమైనది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్. కృష్ణవేణి, బి.వి.రమణ, కేశబొ పొల్లాయి, జి. గోవిందరావు, జె. ప్రభావతి, ఆర్. నాగవల్లి, పి. స్వాతి, పి .నారాయణమూర్తి, కె. దిల్లేశ్వరి, మంజుశ్రీ పాల్గొన్నారు.

# ఆధార్ స్పెషల్ క్యాంపులు అందరు వినియోగించు కోవాలి

## జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, జూలై 22, మేజర్‌న్యూస్: ఆధార్ స్పెషల్ క్యాంపులు అందరు వినియోగించు కొవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు.

సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆధార్ స్పెషల్ క్యాంపులను ఈనెల 23 నుండి 27 తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు "బాల ఆధార్" లు చేయుట, 5 నుండి 7 సంవత్సరాలు మరియు 15 నుండి 17 సంవత్సరాలు గల వారికి తప్పనిసరిగా బయోమెట్రిక్స్ అప్డేట్ చేసుకోవల్సిందిగా మరియు గత 10 (పది) సంవత్సరాల కాలంలో ఆధార్ కార్డ్ యందు పేరు, చిరునామా మరియు పుట్టిన తేదీ లలో ఎటువంటి మార్పులు చెయ్యనివారు వారి యొక్క ఒరిజినల్ గుర్తింపు ధృవ పత్రములతో ఆధార్ క్యాంపులలో అప్డేట్ చేసుకోవాల్సిందిగా సూచించిన యున్నారు. అందు నిమిత్తం జిల్లా విద్యాశాఖ, ఇంటర్ మీడియట్ ఎడ్యుకేషన్, పిడి ఐసిడిఎస్, పి.డి డి.ఆర్ డి.ఎ, డ్వామా, జిల్లా పంచాయతీ అధికారి, మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు ప్రత్యేక దృష్టి సారించి ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్



ఎం నవీన్, డి. ఆర్ ఓ ఎం గణపతి రావు, పి.డి డిఆర్డిఎ కిరణ్ కుమార్, సిఇఓ జిల్లా పరిషత్ వెంకటేశ్వర రావు, గ్రామ, వార్డు సచివాలయ నోడల్ అధికారి వాసుదేవ రావు వివిధ శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

# ఈ నెల 22 నుంచి అన్ని పాఠశాలల్లో శిక్షా సప్తాహ్ ఎం ఈ ఓ

లక్కవరపుకోట, జూలై 22, మేజర్‌న్యూస్: ఈ నెల 22 నుంచి మండలం లోని కేంద్ర ప్రభుత్వ విద్యావిధానం 2020 నాలుగవ వార్షికోత్సవం సందర్భంగా అన్ని పాఠశాలల లో జూలై 22 నుండి 28 వరకు శిక్షా సప్తాహ్ కార్యక్రమం నిర్వహించాదసము జరుగుతుంది అని ఎల్ కోట ఎం ఈ ఓ్సి ఎచ్ కూర్మారావు తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎల్ కోట కోట నందు బోధన అభ్యాసన సామాగ్రి దినోత్సవం నిర్వహించినట్లు తెలిపారు జరిగింది. సమగ్ర శిక్షా రాష్ట్ర పదక సంచాలకులు ఆదేశానుసారం ఈ కార్యక్రమము నిర్వహిట్టన్నట్లు ఆయన తెలిపారు స్వా బా ష అభియాన్ ఈ కార్యక్రమంలో 1 శ్రీ కూర్మా రావు గారు, శ్రీనివాస రావు, ప్రిన్సిపాల్ శ్రీమతి ప్రవీణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దుప్పాడలో ఉచిత వైద్య శిబిరం



విజయనగరం రూరల్, జూలై 22, మేజర్‌న్యూస్: మండలంలో పాత దుప్పాడ గ్రామంలో జనసేన మండల పార్టీ నాయకుడు బొబ్బాది చంద్ర నాయుడు పుట్టిన రోజు సందర్భంగా కాస్వి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కాస్వి ఆసుపత్రి అధినేత డాక్టర్ ఎముకల వైద్య నిపుణులు మోపాడ ప్రవీణ్ ,కార్డియాలజిస్ట్ ప్రకాష్ చంద్ర రాణా, గైనాకాలజిస్ట్ ఏ.ఆలేఖ్య , జనరల్ వైద్య నిపుణులు ఏ.వివేక్ రోగులను తనిఖీ చెశారు. రోగులను తనిఖీ చేసి బి.పి.షుగర్ టెస్ట్ లు మందులను ఉచితంగా అందజేశారు.అంతకు ముందు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కెల్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బొబ్బాది చంద్ర నాయుడు పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్లె సూరిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు తోటపల్లి బుజ్జిబాబు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు బొబ్బాది చంద్ర నాయుడు, జిల్లా యువజన కార్యదర్శి అతవ సన్యాసిరావు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులేని ఇసుక ట్రాక్టర్ సీజ్



నరసన్నపేట, జూలై 22, మేజర్‌న్యూస్: నరసన్నపేట మండలం చెన్నాపురం జంక్షన్ వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను ఎస్ ఈ బి అధికారులు పట్టుకున్నారు . ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక తరలింపు చేయడం నేరమని, దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ ఈ బి అధికారులు తెలియజేశారు. ఎస్ ఈ బి నరసన్నపేట సిఐ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ట్రాక్టర్ ను సీజ్ చేసి, పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేశారు. ఇతర ఎస్ఈబి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. నరసన్నపేట, పోలాకి మండలాల పరిధిలో వంశధార నది పరివాహక పలు ప్రాంతాలలో ఇసుక అక్రమ రవాణా జోరుగా జరుగుతుందన్న సమాచారం మేరకు దాడులు ఉధృతం చేసేందుకు ఎస్ఈబీ అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.

# లింగ నిర్ధారణ చట్టారిత్య నేరం

## బాలసదనం, శిశుగృహ సందర్శన



శ్రీకాకుళం, జూలై 22, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశం మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశానుసరం సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆర్. సన్యాసి నాయుడు గారు స్థానిక బాలసధన్ మరియు శిశు గృహ ను సందర్శించారు. లింగ నిర్ధారణ చేసిపరీక్షలు చేసి వివరాలు చెప్పమని అడిగిన చట్ట రీత్యా శిక్ష అర్హులు అని తెలిపారు. అలాగే బాలసధన్ మరియు శిశు గృహ కి వెళ్లి ఆచట గల పరిస్థితులు తెలుసుకొని పిల్లల కి గల పౌష్టిక ఆహార మరియు వైద్య సంబంధిత వివరాలను తెలుసుకున్నారు.

# విభిన్నప్రతిభావంతులకు లేప్టాప్‌లు

## జాయింట్ కలెక్టర్ ఎం నవీన్

## ప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం చేసుకోవా

శ్రీకాకుళం, జూలై 22, మేజర్‌న్యూస్: విభిన్న ప్రతిభావంతుల సమస్యలు తీర్చడానికి అవసరమైన సమగ్ర సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరం నందు కళాశాలలో డిగ్రీ, పి.జి చదువుతున్న విభిన్న ప్రతిభావంతులు 8లేప్టాప్లు, 2సెల్ ఫోన్ లు, ఒక ట్రై సైకిల్ జాయింట్ కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ విభిన్న ప్రతిభావంతులతో మాట్లాడుతూ వారు చదువుతున్న కళాశాల తదితర వివరాలు పై ఆరా తీశారు. లేప్టాప్ లో, సెల్ లలో ప్రత్యేక సాఫ్ట్వేర్ ఇన్స్టాల్ చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐ.టి.ఐ నుండి పి.జి వరకు చదువుకున్న, చదువుతున్న విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థిని, విద్యార్థులకు లేప్టాప్ లు కావాలంటే సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ శాఖ, శ్రీకాకుళం కార్యాలయానికి, ఆన్లైన్ లో, లేక నేరుగా గాని దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ లేప్టాప్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎం గణపతి రావు, డిఆర్డిఎ కిరణ్ కుమార్, సి ఇ ఓ జిల్లా పరిషత్ వెంకటేశ్వర రావు, విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ శాఖ, సహాయ సంచాలకులు కవిత, కార్యాలయ సిబ్బంది, విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు.

# శ్రీ సత్య సాయి భజన మండలి ఆధ్వర్యంలో మీకోసం

## అర్జీదారులకు ఆహారం పంపిణీ



శ్రీకాకుళం, జూలై 22, మేజర్‌న్యూస్: మీకోసం అర్జీదారులకు ఆహారాన్ని అందించే సేవ ను ఈరోజు ఆఫీస్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ స్వప్నికల్ దినకర్ గారి చేతులమీదుగా పునఃప్రారంభం జరిగింది. 200 మంది అర్జీదారులకు ఆహారాన్ని అందించే ఈ నారాయణసేవ కార్యక్రమంలో డా. బి.మీనాక్షి జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి,వి.యెస్.యెస్.ఎల్.ప్రసన్న జిల్లా హార్టికల్చరు అధికారి,జిలా ప్రజాపౌర సంబంధాల అధికారి సింగ్, భ.మ.కన్వీనర్ భాస్కర్,,సేవాదల్ సభ్యులు కృష్ణ,కృష్ణమూర్తి,భాస్కరరావు,బరాటం రమేష్, చౌదరి, మూర్తి. లతో బాటు జిల్లా పదాధికారులు శ్రీ నాగేశ్వర రావ్, నరసింహమూర్తి, మహిళా సేవాదల్ శ్రీమతి రాజేశ్వరమ్మ పాల్గొన్నారు.